12-8-63

ANDHRA BHOOMI

SECUNDERABAD. ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★

Regd A-389.

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-50
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు కాలం అం॥ 18	4-00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలలకు	„ 8-00
కంపెనీలు పెండర్లు, కోర్టు నోటీసులు	„ 6-00
కంపెనీ అధ్యక్షవ్యాపారాలు	„ 4-00

110690

సంపుటి 3: సంచిక 308 * సికిందరాబాద్ 12-8-1963 సోమవారం * 6 పేజీలు: 7 నయాపైసల

గత అక్టోబర్ నాటికన్నా అధికసంఖ్యలో చైనీస్ సేనల కేంద్రీకరణ

పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రకటన

చైనా, పాకిస్థాన్ ఒకేసారిగా దాడిజరిపే ప్రమాదం లేకపోలేదని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పి. టి. ఐ)

మన ఉత్తర సరిహద్దు పొడవునా టిబెట్‌లో చైనా ప్రస్తుతం కేంద్రీకరించిన సేనలసంఖ్య గత అక్టోబర్‌లో వారు కొనివచ్చిన బలాలకంటే అధికమని పార్లమెంటులోని కొందరు ప్రముఖ సభ్యులకు ప్రధాని నెహ్రూ వివరించినట్టు తెలుస్తున్నది.

చైనా మరోసారి జరపడానికి వాంది కావచ్చు లేక ఉత్తర సరిహద్దుపై ఒత్తిడి చేయడానికై దాడి తలపెట్టిన ఎత్తుగడలో భాగమైనా కావచ్చునని ప్రధాని వివరించారు!

చైనా, పాకిస్థాన్ దేశాలు రెండూ ఏక కాలంలో దాడి జరిపే అవకాశం లేకపోలేదని కూడా అభిప్రాయ పడుతున్నట్టు ప్రధాని తెలిపారు.

చైనీస్ ఆంతర్యాన్ని గుర్తించడం కష్టం

సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ చైనా ఆంతర్యాన్ని తెలుసుకోవడం కష్టమని ప్రధాని అన్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం చైనాతో సైద్ధాంతిక సమరం జరుగుతున్న రష్యన్లకు సైతం చైనా పాలకుల అవగాహన చేసుకోవడం సాధ్యం కావడం లేదని ప్రధాని అన్నారు.

మక్‌మహన్ రేఖకు సమీపంలో చైనీస్ బలాల కేంద్రీకరణ

తూర్పు మండలంలో మక్‌మహన్ రేఖకు అత్యంత సమీపంలో చైనీస్ సేనలు మోహరించి ఉన్నట్టు ప్రధాని పార్లమెంటు సభ్యులకు తెలిపారు. తాము సేనలను ఉపసంహరించుకొన్నట్టుగా ప్రకటించిన 20 కిలో మీటర్ల మండలంలోనే చైనీస్ పెక్కు స్థావరాలను నెలకొల్పినట్లు ప్రధాని పేర్కొన్నారు.

(మిగతా 6వ పేజీలో)

ప్రభుత్వ వ్యవహారాలలో జాప్యం తొలగింపు అవినీతి నివారణకు ఉత్తమ మార్గం

ప్రధాని నెహ్రూ సూచన

పూనా, ఆగస్టు 11 (పి. టి. ఐ)

ప్రభుత్వ వ్యవహారాలను త్వరితగతిలో పూర్తిచేస్తూ జాప్యాన్ని నివారించడం అంచగొండితనం నిర్మూలనా మార్గాలలో ఒకటని ప్రధాని నెహ్రూ సూచించారు.

భారత సాధూసమాజ్ అధ్యక్షుడు నీలోత్పల్ శాస్త్రి అవినీతి నిర్మూలనోద్యమ పదమ్ము విశ్వాసాకుడు అయిన స్వామి హరినారాయణా సందేశ ప్రాసిన లేఖలో ప్రధాని పైవిధంగా సూచించారు.

ప్రభుత్వంలో అవినీతి నిర్మూలనకు నిర్దుష్టమైన చర్యలు గైకొనాలని ప్రధాని తెలిపారు.

ప్రధాని ఇలేఖలో ఇంకా యీలా అన్నారు. "కేవలం అవినీతిఖండించినంత మాత్రాన కలిగే ప్రయోజనం లేదు, ఈ చెడుగును నిర్మూలించడానికై నిర్దుష్టమైన చర్యలనుగైకొనాలి ఈ చర్యలు ఫలప్రదం కావడానికి ప్రభుత్వాధికారులు ప్రజలమధ్య సంపూర్ణ సహకారం కావాలి. అవినీతి నిర్మూలనకై ప్రభుత్వ వ్యవహారాలను త్వరిత గతిలో ముగించడం ఒక మార్గం జాప్యంవల్ల ఉత్పన్నమయే అవినీతిని నివారించడానికి దీనివల్ల అవకాశం కలుగుతుంది."

ఒరిస్సా నదుల వరదలు తగ్గుముఖం

కటక్, ఆగస్టు 11 (పి టి.ఐ)

ఒరిస్సాలోని బ్రాహ్మణి, వైతరణి, ఖరస్వాన్ నదుల వరదలు నేడు తగ్గుముఖం పట్టినట్టు అధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

కటక్ వద్ద ధెంకనాల్ జిల్లాలోను ఈ మూడు నదులు ప్రమాదస్థాయి కంటే ఎక్కువగానే ఇంకా ప్రవహిస్తున్నవి.

గోదావరికి వరదలు

రాజమండ్రి, ఆగస్టు 11

రాజమండ్రి వద్ద గోదావరికి వరదలు వచ్చాయి. నేటి ఉదయం 11 గంటలకు ధవళేశ్వరం వద్ద ఆనకట్టపై గోదావరి నీటిమట్టం 9 2 అడుగులు ఉన్నది. గోదావరి రైలు వంతెనపై నీటి మట్టం 54.6 అడుగులు.

నర్మదానది నీటిమట్టం హఠాత్తుగా పెరుగుదల

జబల్పూర్, ఆగస్టు 11 (పి టి ఐ)

నర్మదానది నీటిమట్టం నేడు హఠాత్తుగా పెరిగింది.

ఇక్కడికి 12 మైళ్ల దూరంలో నాగపూర్—జబల్పూర్ రోడ్డుపై ఉన్న తిల్వార్ ఘాట్ బ్రిడ్జి పూర్తిగా నీటిలో మునిగిపోయింది. జబల్పూర్—మాండ్ల రోడుపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయినవి.

పార్టీ, ప్రభుత్వం రెండింటికి సమాన ప్రాధాన్యం

కేరళ ముఖ్యమంత్రి ప్రకటన

త్రివేంద్రం, ఆగస్టు 11 (పి.టి.ఐ.)

పూర్తి శాలాన్ని పార్టీ సేవకై వినియోగించే నిమిత్తమై కాంగ్రెస్ వాదులలో ఎవరెవరు పదవి విరమణ చేయాలనే విషయంపై ప్రధాని నెహ్రూ కొన్ని రోజులలోనే నిర్ణయం గైకొనగలరని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ పేర్కొన్నారు.

ఎ. ఐ. సి. సి సమావేశాల నిమిత్తం ఢిల్లీకి వెళ్ళి తిరిగివచ్చిన శ్రీ శంకర్ విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ ఈ విషయాన్ని అమలు జరిపే ముందు వివిధ రాష్ట్రాలలోనిపరిస్థితులనుసమగ్రంగా పరిశీలించవలసి ఉన్నదని వివరించారు.

పార్టీలో ప్రభుత్వంలో—రెండింటిలోను దేనిలో పనిచేయడానికి మీరు అభిలషిస్తారు అని ప్రశ్నించగా "ఆ రెండింటి మధ్య భేదం లేదు నాకు ఆ రెండు ఒకటే రెండింటి ప్రాధాన్యం సమానం" అని శ్రీ శంకర్ సమాధాన మిచ్చారు.

కాంగ్రెస్ వాదుల సేవా నిరతికి తార్కాణం

శ్రీ నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు:— శ్రీ రామరాజ్ ప్రతిపాదనపై ప్రధాని నెహ్రూ ఈ నెల 20 వ తేదీన నిర్ణయంగైకొనడం సంభవమని మైసూరు ముఖ్య మంత్రి శ్రీ నిజలింగప్ప నేడిక్కడ ప్రకటించారు. రామ పలువురు రాష్ట్ర ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రి వర్గ సభ్యులు ప్రధాని నెహ్రూకు తమ రాజీనామా సమర్పించామని శ్రీ నిజలింగప్ప వివరించారు.

కాంగ్రెస్ వాదులలో ఇంకా సేవా నిరతి ఉన్నదనే భావనకు తమ రాజీనామాలే నిదర్శనమనీ తమ చర్య కాంగ్రెస్ వాదులలో "అధికార వ్యామోహం" లేదని చాటిచెబుతున్నదనీ ఆయన అన్నారు.

రాజీనామాలనేది ప్రథమ ఘట్టమనీ, ఆ మీదట సంస్థలోని శాలుప్యాన్ని తొలగించే కృషి ప్రారంభం కావాలనీ ఆయన అన్నారు. కాంగ్రెస్ వాదులపై పెక్కు అవినీతి ఆరోపణలున్నాయనీ వాటిపై దర్యాప్తు జరగాలనీ శ్రీ నిజలింగప్ప అన్నారు.

రాగిగనుల కోసం గుంటూరు, కర్నూలు జిల్లాలలో అన్వేషణ

హైదరాబాద్, ఆగస్టు 11

భారత భూగర్భ పరిశోధనశాఖ కర్నూలు, గుంటూరు జిల్లాలలో రాగి గనుల అన్వేషణ సాగిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానం దృష్ట్యా గనులనుండి రాగిత్రవ్యకం, ఖనిజాన్ని శుద్ధి పరచుట మొదలైన వాటిని ఒక పరిశ్రమగా ప్రభుత్వమేనిర్వహించాలన్న నిర్ణయం తీసుకోబడినది. కర్నూలు, గుంటూరు జిల్లాల్లో గనుల నుండి రాగి ఖనిజాన్ని త్రవ్వేందుకు లైసెన్సులు మంజూరుచేయమని ప్రైవేటువ్యక్తుల నుంచిప్రభుత్వానికివచ్చే దరఖాస్తులను పరిశీలించబడనని ప్రభుత్వం ఆ ప్రకటన చేసింది.

నలభై యాభైమంది అగ్రనాయకులు సంస్థ అభ్యున్నతికి అంకితం కావాలి

కేంద్ర హోమ్ మంత్రి శ్రీ శాస్త్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 11

కాంగ్రెస్ సంస్థను పునరుజ్జీవితం చేసి పటిష్ఠమైన పార్టీగా రూపొందించడానికి నలభై, యాభై మంది సీనియర్ కాంగ్రెస్ వాదులు అవసరమని కేంద్రహోమ్ మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడు ఇక్కడ అన్నారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యకర్తలసమావేశంలోమాట్లాడుతూ కామరాజ్ ప్రతిపాదనను ఆమోదిస్తూ ఎ. ఐ. సి. సి. చేసిన తీర్మానాన్ని గురించి ప్రస్తావించి, శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి పై విధంగా అన్నారు. నలభై, యాభై మంది సీనియర్ కాంగ్రెస్ వాదులు, సంస్థను పటిష్ఠం చేయడానికి అవసరమైనా కృషి చేయడం అత్యంత అవసరమని శ్రీ శాస్త్రి వివరించారు.

సీనియర్ కాంగ్రెస్ వాదులు కొందరు పదవీ పరిత్యాగం చేసి పార్టీ పనికి అంకితం కావాలని కూడా శ్రీ శాస్త్రి ఉద్బోధించారు.

దేశంలోని కాంగ్రెస్ కార్యకర్తలందరూ పార్టీని జవహర్‌నిరక్షేస్వల్పమైన తగాదాలకు స్వస్తి చెప్పి ఐక్యతతో సంస్థ అభ్యున్నతికై పాటుపడాలని హోంమంత్రి అన్నారు.

స్వాతంత్ర్య పోరాట కాలంనాటి త్యాగశీలాన్ని పునః ప్రజ్వలితం చేయడం అవసరమని శాస్త్రి ఉద్బోధించారు.

ఈపారి జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశం ఒక చరిత్రాత్మకమైన సంఘటన అని శాస్త్రి అభివర్ణించారు. కాంగ్రెస్ సంస్థ చరిత్రలో ఈ సమావేశం ఒక మాతసాధ్యాయాన్ని పారంభించిందని కూడా హోంమంత్రి పేర్కొన్నారు కాంగ్రెస్ నాయకులు పదవులను పట్టుకునివేలాడే మనస్తత్వంకలవారు కారనీ, నిరంతర త్యాగశీలురని ఈ సమావేశం ఋజువు చేసిందని ఆయన అన్నారు.

ఆఫ్రికా సమైక్యతా సంస్థ మంత్రి మండలి సమావేశం

తిరిగి వచ్చే జనవరిలో జరపాలని నిర్ణయం

డాకార్, ఆగస్టు 11 (రాయిటర్)

ఆఫ్రికా సమైక్య సంస్థలో సభ్యత్వం కల 32 దేశాల విదేశాంగమంత్రులు తిరిగి వచ్చేజనవరిలో సమావేశమై, ఐక్యరాజ్యసమితిలో తమ సమిష్టి కృషి పురోగతిని చర్చిస్తారు.

ఆఫ్రికా సమైక్య సంస్థ మంత్రి మండలి సమావేశం నేడు తనిర్ణయాన్ని గైకొన్నది.

బొంబాయిలో 30 వేల మంది మునిసిపల్ కార్మికుల నిరవధికసమ్మె ప్రారంభం

బొంబాయి, ఆగస్ట్ 11 (యు ఎస్ ఐ)

బొంబాయి మునిసిపాలిటీకి చెందిన ముప్పైవేల మంది కార్మికులు నేడు అర్ధరాత్రి నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

కరువుభత్యంలో 25శాతం హెచ్చింపు చేయాలన్న కోర్కెతోసహా తదితరఅభ్యర్థనలను మునిసిపాలిటీ అంగీకరించే వరకు సమ్మె కొనసాగగలదని సోషలిస్టుపార్టీ నాయకత్వంలో గల బొంబాయి మునిసిపల్ మజ్దూర్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.

భారత రక్షణ నిబంధనలను ఉపయోగించి మునిసిపల్ సర్వీసులను అత్యవసర సర్వీసులుగా పరిగణిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది.

మునిసిపల్ మజ్దూర్ యూనియన్ సర్వసభ్య సమావేశం తీసుకున్న ఈసమ్మె నిర్ణయం ప్రభుత్వ ప్రకటనను ఉల్లంఘిస్తున్నది.

నేడు సాయంత్రం యూనియన్ నాయకులుకూడా రాష్ట్రప్రభుత్వహోమ్‌శాఖా మంత్రి శ్రీ పి. కె సావంత్‌కు మధ్యాహ్నాన చర్యలు విఫలమైన తరువాత యూనియన్ సమ్మె ప్రారంభించడానికి నిశ్చయించింది.

అధికారుల ధోరణిపై మధులిమాయే విమర్శ

సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయే కార్మికుల సభలో ప్రసంగిస్తూ సంప్రదింపులు సాగించడానికి కూడా సిద్ధంగా లేని అధికారులే "ఈ సమ్మెను కార్మికులపై బలవంతంగా రుద్దారని అన్నారు.

బొంబాయిలోగల పదిలక్షల మంది కార్మికుల పక్షాన సాగుతున్న సమ్మెను నిరోధించడానికి భారత రక్షణ నిబంధనలను ప్రయోగించడాన్ని కూడా శ్రీ లిమాయే తీవ్రంగా గర్హించారు.

బొంబాయి మునిసిపల్ ఆస్పత్రులలోని కార్మికుల మూడవషి�్టు పనిదిగడంతో—సరిగా రాత్రి 10 గంటలకు సమ్మె ప్రారంభమైనది.

ఆ తరువాత రెండుగంటల అనంతరం వాటర్ వర్క్స్, ఇంజన్ డిపార్టుమెంట్లకు చెందిన రెండువేలమంది కార్మికులు పని మానివేశారు.

సమ్మె పూర్తి పరిణామాలు రేపటికి గాని తెలియవు. యూనియన్ నాయకులు మాత్రం సమ్మె సంపూర్ణంగా జరుగ గలదని ప్రకటించారు.

అన్ని మునిసిపల్ కార్యాలయాల ముందు పోలీసుల బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

పౌరులకు అధికారుల విజ్ఞప్తి

చెత్త రోడ్లపైన వేయవద్దని. నీళ్ళు వృథా చేయవద్దని కర పత్రాల ద్వారా అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆస్పత్రులలో స్వచ్ఛంద సేవకులు పనిచేయాలని కూడా అధికారులు కోరారు.

అత్యవసర శాఖలలో బొంబాయి మునిసిపల్ కార్మికులు సమ్మె చేయడం ఇది మొదటిసారి.

సభలు, ఊరేగింపులపై నిషేధం

బొంబాయి నగరంలో ఆగస్టు 12 ఉదయం 6 గంటలనుండి అయిదుగురికంటె ఎక్కువమంది ఎక్కువసభలూ, సమావేశాలు జరపరాదని ఊరేగింపులు తీయరాదని, బొంబాయి పోలీసుచట్టం కింద నగర పోలీసు కమిషనర్ నేడు ఉత్తరువు జారీచేసారు.

ఈ నిషేధపు ఉత్తరువు రెండురోజుల వరకు అమలులో ఉంటుంది.

మునిసిపల్ కార్మికులసమ్మె సందర్భంగా శాంతికి భంగం కల్గకుండా ఉండేందుకు ఈ నిషేధం విధించినట్టు అధికార వర్గాలవారు చెప్పారు.

సిబ్బందిసమ్మె నిషేధానికి మహారాష్ట్రప్రభుత్వ చర్య

బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్‌లోని పారిశుద్ధ్యులు "అత్యవసర శాఖలు"గా పరిగణిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఈ శాఖలలోని 30 వేలమంది సిబ్బంది రేపు రాత్రి నుండి సమ్మె చేయాలనే విషయాన్ని నిర్ధారించే నిమిత్తం మజ్దూర్ యూనియన్ సమావేశం శనివారం తరుణంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రకటన జారీచేసింది.

అమెరికా సహాయంలో కోత పాకిస్థాన్‌కు పర్యంపచేయరాదట

భుట్టోవింత వాదన

రావల్పిండి ఆగస్టు11 (రాయిటర్)

కాశ్మీర్ సమస్య పరిష్కారసాధనా యత్నంలో భాగంగా అమెరికా తలపెట్టిన ఆర్థికసహాయంలో కోతఇండియా తోపాటు పాకిస్థాన్‌కు కూడా వర్తింపజేయడం తగదని పాకిస్థాన్ విదేశాంగ మంత్రి శ్రీ జుల్ఫికార్ అలీ ఖాన్ భుట్టో నేడిక్కడ అన్నారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారయత్నంలో అభివృద్ధి గోచరించని పక్షంలో ఇండియా, పాకిస్థాన్ ఉభయ దేశాలకు చేస్తున్న సహాయంలో కోత విధించాలని అమెరికా విదేశ వ్యవహారాల సంఘం అమెరికా పార్లమెంటుకు సూచించమన్నట్టు వెలువడిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

న్యాయ పరిష్కారాన్ని కోరుతున్న పాకిస్థాన్‌ను అవ్యాయానికి ఒడిగట్టిన ఇండియా ఒకే గాటికి కట్టడం భావ్యం కాదనీ, ఉభయ పక్షాల మధ్య విచక్షణ పాటించాలని శ్రీ భుట్టో అన్నారు.

అక్రమానికి పాల్పడిన తటస్థ వాదులపైన అక్రమాన్ని తొలగించడానికి కృషి సాగిస్తున్న మిత్రులపైన అమెరికా ఒకే విధమైన చర్యలు గైకొనడం ఎలా సంభవం కాగలుగుతుందని ఆయన ప్రశ్నించారు.

పాకిస్థాన్ చైనాతో లాలూచీ పడనేలేదట

ఇండియా సరిహద్దులో పాక్ సేనల మోహరింపు వార్తలు అసత్యమని భుట్టో బుకాయింపు

రావల్పిండి, ఆగస్టు 11 (పి. టి. ఐ)

తమ దేశం చైనాతో లాలూచీ పడిందనీ, ఇండియా సరిహద్దులలో సేనలను మోహరించిందన్న ఆరోపణలు పచ్చి అబద్ధాలనీ నిశిత పరిశీలనకు తట్టుకోలేనివనీ పాకిస్థాన్ విదేశాంగమంత్రి జడ్. ఎ భుట్టో ప్రకటించారు.

నిన్న రాత్రి పాక్ మంత్రివర్గ అత్యవసర సమావేశానంతరం భుట్టో ఈ ప్రకటన చేసారు. ఈ సమావేశంలో కాశ్మీర్ సమస్యపై చర్చ జరిగినట్టు తెలుస్తున్నది. ఉద్రిక్తతకు దారి తీసే పరిస్థితులను పాకిస్థాన్ ఎన్నడూ కల్పించలేదని భుట్టో తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఏ పరిస్థితినైనా ఎదుర్కొనడానికి పాకిస్థాన్ సర్వసన్నద్ధంగా ఉన్నదనీ, అయితే పరిస్థితిని విషమింపచేసే ప్రత్యేక చర్యలను గైకొనడం మాత్రం తమకు సమ్మతంకాదని భుట్టో వాదించారు.

పాకిస్థాన్ ఇండియా సరిహద్దులలో సేనలను మోహరించిందనీ, చైనాతో లాలూచీ పడిందనీ భారత ప్రజలకు ప్రపంచానికీ అపోహలు కల్పించాలనే దురుద్దేశంతో భారత ప్రభుత్వం గత కొన్ని వారాలుగా దుష్ప్రచారం సాగిస్తు

(మిగతా 6 వ పేజీలో)

కటాంగాలో విదేశ కిరాయి సైనికుల తరిమివేతకార్యక్రమం

కసెంగా ప్రాంతాలలో కాంగో ప్రభుత్వ సేనల దాడులు

ఎలిజబెత్‌విల్ ఆగస్టు11 రాయిటర్

మాజికటాంగా కిరాయిసైనిక తిరుగుబాటుదారులు ఆక్రమించుకున్న ఒక ఉత్తరకటాంగా పట్టణంపై కాంగోపోలీసు సైనికులు దాడిజరిపారు.

కసెంగా అనే ఈపట్టణంలో మమూరు 2000 మంది మాజికటాంగా కిరాయి సైనిక తిరుగుబాటు దారులు ఉండిఉంటారని భావించి ఈదాడి చేశారు.

ఎలిజబెత్ విల్ కు 144మైళ్ల దూరంలో ఉన్న ఈ పట్టణానికి కాంగోపోలీసు సైనికులు నిన్న మధ్యాహ్నం చేరుకునేసరికి అక్కడి నుండి తిరుగుబాటుదారులు పరారై పోయారు.

11 వేల పౌండ్లకు వార్డ్ చిత్రాల అమ్మకం

లండన్, ఆగస్టు 11 (ఎ. పి)

డాక్టర్ స్టీఫెన్ వార్డు వర్ణచిత్రాలు రేపా చిత్రాలు 11,607 పౌండ్లకు అమ్ముడుపోయినవి.

డాక్టర్ స్టీఫెన్ వార్డ్ చిత్రించిన 165 చిత్రాలను ప్రదర్శించారు. అందులో 128 చిత్రాలు ప్రదర్శనంలో అమ్ముడుపోయినవి. కోర్టు ఖర్చుల నిమిత్తం వార్డ్ ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసుకొన్నారు.

విజయ లక్ష్మి పండిత్ పయనిస్తున్న ప్లేయిన్‌కు స్వల్ప ప్రమాదం

బొంబాయి, ఆగస్టు 11 (పి టి. ఐ)

మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిత్ ప్రయాణం చేస్తున్న ప్రత్యేక విమానానికి ఇక్కడికి 40 మైళ్ళ దూరంలోని నాసిరవద్ద సంభవించిన స్వల్ప ప్రమాదంలోకొద్దిగా దెబ్బతిన్నది. అయితే శ్రీమతి విజయలక్ష్మి పండిత్‌కు ఏవిధమైన హానికి లుగలేదు ఆమెసురక్షితంగా నాగపూర్‌కు తమ ప్రయాణాన్ని కొనసాగించారు. ఆ ప్రత్యేక బోగి కలకత్తా మెయిల్‌తో కలిపివేశారు.

సంగీతకళా విశ్వవిద్యాలయంలో మహోజ్వల తారక్షేత్రయ్య

త్రిశతజయంతి ఉత్సవాలను ప్రారంభిస్తూ శ్రీ గోపాలరెడ్డి జోహార్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పి. టి. ఐ)

భారతీయ సంగీత కళా ప్రాభవానికి దోహదం చేసిన మహోజ్వల కృతికర్తల పరంపరలో వాగ్గేయకారుడు క్షేత్రయ్య మణిపూసవంటివారని కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి నేడిక్కడ అభివర్ణించారు.

క్షేత్రయ్య త్రిశతజయంతి ఉత్సవాలను ప్రారంభిస్తూ ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం నుండి శ్రీ గోపాలరెడ్డి ప్రసంగించారు.

తెలుగుభాషలో క్షేత్రయ్య రచించిన పదాలు దక్షిణదేశమంతటా అనన్య ప్రచారం పొందినవనీ, శాస్త్రీయ సంగీత విశారదం పాటి ప్రభావం అద్వితీయమనీ శ్రీ గోపాలరెడ్డి జోహార్లు అర్పించారు వేటికీ క్షేత్రయ్య పదాలకు అత్యంత విశిష్టమైన స్థానం ఉన్నదని ఆయన అన్నారు.

కర్ణాటక సంగీత సంప్రదాయంలో వృత్యం, పాటకలలో అంతర్భాగమైన "పదం" రచనలో క్షేత్రయ్య స్థానం అద్వితీయం అని ఆయన వివరించారు.

క్షేత్రయ్య పదంలో పరిపూర్ణస్థితి నందు కొన్న గేయ కవిత సంగీత రీతులలో తీర్చిదిద్దినట్టుగా ఇమిడిందని ఆయన అన్నారు.

క్షేత్రయ్య పదాలు మధుర భక్తిపూరితాలనీ, పరమాత్మతో సాయుజ్యానికై జీవాత్మ పరితపించే ఆ భక్తి తత్వమనీ ఆయన వివరించారు.

ఉత్తర దేశానికి చెందిన జయదేవ విద్యాపతులకృతుల రీతిలో క్షేత్రయ్య పదాల రచన కొనసాగిందని చెప్పవచ్చు.

సంప్రదాయాను గతమైన లలిత కళలన్నీ క్షేత్రయ్య ఆకళింపు పెట్టుకొన్నట్టు ఆయన రచనలవల్ల వ్యక్తమౌతుంది అయితే తన అనితర సాధ్యమైన శాస్త్రీయ సంగీతాన్ని కూడా చేపట్టిన వివిధ విషయాలలో వ్యక్తపరిచారు. కేవలం తాను దర్శించిన అపూర్వ అనుభూతులను సౌందర్యాన్ని మిళితంగా ఆయన తన సృష్టిలో చొప్పించారు.

క్షేత్రయ్య శ్రీకృష్ణామిరోజాలే అన్నింటాడు — కళా తపస్వి క్షేత్రయ్య త్రిశత జయంతి సందర్భంగా ఆలిండియా రేడియో ప్రత్యేక కార్యక్రమాలను నేటి నుండి వారం రోజులపాటు ప్రసారం చేస్తున్నది.

ఫామా రాజీనామాకు మితవాదవర్గం ఆమోదం

వియన్ సైన్, ఆగస్టు 11 (ఎ. ఎ)

లావోస్ మిశ్రమప్రభుత్వ రాజధానిని వియన్ పెన్ నుండి లువాంగ్ ప్రబాంగ్‌కు శాశ్వతంగా మార్చాలని సూచిస్తూ పాథెట్ లావో వర్గ వాయకులకు ప్రధాని సౌవన్నఫామా రాజీ ప్రతిపాదనలను పంపినట్టు అధికారవర్గాలవారు నేడిక్కడ దృవీకరించారు.

లువాంగ్ ప్రబాంగ్ పై త్రైపక్ష మిశ్రమ పోలీసులలం, అంతర్జాతీయ పర్యవేక్షకమండలి సంయుక్త యాత్రమాన్య వెలకొల్పాలని సౌవన్న ఫామా విన్న సోఫానవాంగ్‌కు పంపిన కేబిల్ లో సూచించారులువాంగ్ ప్రబాంగ్ ప్రశాంత వాతావరణంలో వివాద పరిష్కారానికి అనుప్రదంగా యత్నాలు సాగించవచ్చని ఫామా సూచించారు.

లువాంగ్ ప్రబాంగ్ ప్రస్తుతం మితవాద వర వాయకుడైన ఫామా సౌవాన్ అధీనంలోఉన్నది ఫామా ప్రతిపాదనను లావోస్ రాజ సవాంగ వథన్నా, ఫామా సౌవాన్ అంగీకరించినట్టు విశ్వసనీయ వర్గాలవారు పేర్కొన్నారు.

వ్యవసాయ విజ్ఞానం

భూమి కొంచెం-పంట ఘనం

ఒక మనిషికి ఎంత భూమి కావాలి?— సుప్రసిద్ధరష్యన్ రచయిత టాల్‌స్టాయ్ వ్రాసిన కథ ఒకటి వుంది. దాని ప్రకారం చిట్టచివరకు మనిషికి ఆరడుగుల భూమి అయితే సరిపోతుంది. కాని మనం ప్రస్తుతం చర్చించేది ఆ భూమి విషయం కాదు. పంటలు పండించే ఇంగాడు భూమిని గురించి దివ్వకు టున్నాము చిన్న కిటుబంగల ఒక రైతుకు ఎంత భూమి కావాలి? మద్రాసు రాష్ట్రంలోని తంజావూరు జిల్లాకు చెందిన తిరుమంగళకుడి గ్రామ రైతు యాకూబ్ ఖాన్‌ని గనక ఆ ప్రశ్న అడిగితే "ఒంటి స్నర ఎకరాలు చాలు" నంటాడు

నిజానికి యాకూబ్ ఖాన్‌కు — ఒకటి స్నర ఎకరాల మాగాణి దానితోబాటు ఎకరంలోపున్న మెట్ట భూమీ పితార్జితంగా వచ్చాయి. సాధారణంగా అతడి భూమిలో ఏటా 2500 పౌన్ల ధాన్యం పండేది కాని ఈ ధాన్యం అతడి కుటుంబానికి సంవత్సరం పొడుగునా తింటానికి సరిపోయేటికావు అప్పులు తెచ్చుకోవలసివచ్చేది. ఈ పరిస్థితి నుండి బయట పడాలనుకున్నాడు యాకూబ్ ఖాన్ ఇంకా ఎక్కువ భూమిని సంపాదించే అవకాశాలు లేవుగనుక ఉన్నంతలో అత్యధికమైన దిగుబడి వచ్చేటు చేయాలని నిర్ణయించుకున్నాడు యాకూబ్ ఖాను.

"కష్టఫలే"—అన్న సూక్తిలో నమ్మకంగల యాకూబ్ ఖాన్—తన భూమిని అభివృద్ధి పరచేందుకు చర్యలు తీసుకున్నారు వ్యవసాయ ఉద్యోగులను సంప్రతించి వాళ్ళు చెప్పినట్లు పొలాన్ని దున్నడం దగ్గరనుండి—మంచి విత్తనాల నెన్నుకోవడం, వాటిని సరిగా నారుమడిలో చల్లడం, ఆ తర్వాత నారు నాటడం రసాయనికపు పెరుపుల్ని వాడడం, కలుపు తీయడం క్రిమి సంహారక మందుల్ని ఉపయోగించి పైరుని రక్షించడం వాకి—అధిక శ్రద్ధతో చెయ్యసాగాడు. "కృషితో నాస్తి దుర్భిక్షం" అన్నట్టుగా అతడి కష్టం ఫలించసాగింది క్రమంగా అతడి పొలంలో దిగుబడి హెచ్చుసాగింది. 1955-56 సంవత్సరంలో అతడు ఎకరానికి 5002 పౌన్ల ధాన్యం పండించి ఆజిల్లా వంటల పోటీలో బహుమతిని పొందారు.

సాంద్ర వ్యవసాయం చేసిన సాయం

ప్రభుత్వ వారు తలపెట్టిన సాంద్ర వ్యవసాయ పథకం తంజావూరు జిల్లాకు విస్తరించినప్పుడు— యాకూబ్ ఖానుకు "ఆడబోయిన తీరం ఎదురయి" నట్లయింది తన పొలాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి దొరికిన అదనుగా భావించి యోగించుకొన్నాడు ఆలస్యం లేదే అమృతఘడియా విషం అవుతుందని తెలిసిన యాకూబ్ — వెంటనే ఆపథకాన్ని నిర్వహిస్తున్న ఉద్యోగుల్ని కలుసుకున్నాడు. వాళ్ళ సలహాల మేరకు తన సాగుబడి కార్యక్రమాన్ని నిర్ణయించుకున్నాడు. కార్యరంగంలోకి దిగాడు.

ఇంకా చెప్పాలా! అతడి పొలం దిగుబడి ఉత్సాహంతో ఉరకలు వేసింది. ఆ జిల్లా వ్యవసాయాధికారితో కలసి నేను యాకూబ్ ఖాన్ పొలాన్ని చూద్దామని వెళ్ళాను. ఆ పొలమంతా—బాగా పూరివిగిడిన ఇరువుతో బాలివున్న కంకులుగల కోట 20 "కాలాడి" (ఎక్కువ రోజులూ కాక తక్కువ రోజులూ కాక, పండే) వరిపంటతో కనుపండుగగావుంది ఇంత పంటపండినా, ఆ పైరు ఏమాత్రం రాలిపోకుండా కనుల పండుగగా సగర్వంగా గాలిలో ఊగుతూంది. "పురుగులూ, వ్యాధులూ ఏమయినా పంటను నష్టపరిచాయా?" అని అడిగితే "అస్సే అవూ సేలేదు" అన్నాడు



ఎకరానికి 5000 పౌన్ల ధాన్యం పండించి 1955-56లో జిల్లాలో ప్రథముడిగా బహుమతినందుకొన్న రైతుబిడ్డ-యాకూబ్ ఖాన్

యాకూబ్ ఖాన్ తన పైరుని గురించి విస్తరణాధికారితో ముచ్చటిస్తున్నాడు.

ఖాన్, ఎంతో గర్వంగా "నేను అతగా చదువుకోలేదు కాని—కాకుళాన్నిగుమైన పద్ధతులలో నమ్మకం ఎప్పుడూవుంది నిస్తరణాధికారులూ వ్యవసాయాధికారులూ నాకు కావలసిన సలహాలనీ, సహాయాన్ని అందజేశారు వాటి ఫలితంగా—నేనిప్పుడు మా కాత ముత్తాతలకంటె ఎక్కువ పండిస్తున్నాను మాకాడికి పుండిన కరువుపోయింది ఇప్పుడు మాకుటుంబం పెద్దది అయినా అమ్మడానికి గింజలు మిగులుతున్నాయి మేము మెతో సంతోషంగా వుంటున్నాము" అని చెబుతున్న యాకూబ్ ఖానుకళ్ళు మెరిశాయి.

ఇంకటి విజయాన్ని కొద్దికాలంలో ఖాన్, పొలాన్ని రెండుసార్లు దున్నాడు. ఎకరాకు 160 కొమల సూపర్ ఫాస్ఫేటునిచేసి ఇంకోసారిదున్ని ఆతర్వాత వారు వేస్తాడు వారు నాటేటప్పుడు మొక్కకూ మొక్కకూ మధ్య అరంగుళాలదూరమూ, వరుసకూ వరుసకూ మధ్య తొమ్మిది అంగుళాల దూరమూ, వుండేటు వరుసలో పరిపైరు నాటుపేస్తాడు ఖాన్.

తర్వాత కృషి

నారునాటినతర్వాత, మొక్కలు పెరిగేదుకు కావలసిన సమయ ఇవ్వడానికి. పంటకు పీడపురుగులు మొదలయినవాటి ప్రమాదం రాకుండా వుండడానికిముందుగానే చర్యలుతీసుకుంటాడు యాకూబు కంపోస్టు ఎరువును కలిపాడు. రోగనిరోధకతకు విత్తనాలకు మందు పెట్టించి చల్లుతాడు.

పొలాన్ని సిద్ధం చేయండి

పిదప కాలవు పైరుకోతఅయిపోయిం తర్వాత యాకూబ్ ఖాన్ ఆ పొలాన్ని దున్ని నీరు పెడతాడు. పెట్టి, రెండు రోజులపాటు నిలవకట్టి ఆ తర్వాత పొలాన్ని రెండుపార్లుదున్ని తాడుఅప్పుడు ఎకరానికి 5000 పౌనుల చొప్పునపచ్చి ఎరువువేసి మడినిండా నీరుపెట్టి, ఏడు రోజులపాటు నిలవుంచుతాడు.

నాటువేయుట

నారు నాటడానికి ముందురోజు, నారు తప్పదుకదా! యాకూబ్ ఖాన్ పొలంనిండా మెరిసిపోతున్న ఆకుపచ్చటి బంగారాన్ని చూసి, నారుతాటు వచ్చిన వ్యవసాయాధికారి— "ఈ పంట ఇంకో మూడు వారాల్లో కోతకొస్తుంది. తప్పకుండా 600 పౌన్ల ధాన్యం దిగుబడి అవుతుందని నా నమ్మకం." అన్నారు.

తోట

"మరి....నీతోట ఎట్లావుంది?"

"మా కుటుంబానికి కావలసినదానికన్న ఎక్కువగా మామిడిపళ్ళు. అరటిపళ్ళు, జామపళ్ళు. కొబ్బరికాయలూ-అన్నీ మాతోటనుండి వస్తాయి అంతకన్నా ముఖ్యంగా మా పొలానికి కావలసిన పచ్చిఎరువుకూడా మాతోటనుండే లభిస్తుంది. అందుకనే మా తోటను ప్రాణంగా చూసుకుంటాం చెట్టని మా కళ్ళల్లా కాపాడుకుంటాం...."అని సమాధానమిచ్చాడు యాకూబ్ ఖాన్.

....నిజమే! అటు తోటలోకి చూసే సరికి— గుత్తులుగుత్తులుగా వేలాడుతున్న కొబ్బరికాయలూ, పచపచ లాడుతున్న మామిడిపూల గుత్తులూ మా దృష్టిని పులకరించాయి

తన పరిసరాల్ని సందచవనంగా చేసుకుని కృషిచేసి 1-1/2 ఎకరాలలోనే ఎక్కువగా పండించి-అప్పుల బాధేమీ లేకుండా ఆనందమయమైన జీవితాన్ని గడుపుతున్న యాకూబ్ ఖాన్‌ను మేము మనః పూర్వకంగా అభినందించాము.

"యాకూబ్ ఖాను వంటి ఆదర్శ ప్రాయమయిన రైతు బిడ్డలు వేలాదిగా మనదేశంలో తయారయితే మన దేశానికి కొరత ఏముంటుంది! తిండిగింజల కోసం పరాయిదేశాల నడుక్కోనవసరం లేదు కదా—" అనుకుంటూ మేమిద్దరం ఆ పొలాన్ని విడవలేక, విడువలేక బయటికి వచ్చాము.

బీహార్ వరదలు

పాట్నా, ఆగస్టు 10

కోసీ ప్రాజెక్టుకు 75 మైళ్ళదూరంలోని బాల్వావద్ద కోసీనది పడమటిఒడ్డు, వరదలకు ఇంతవరకు తట్టుకున్నదని ప్రాజెక్టు ప్రధానాధికారి (శ్రీ) యస్ యన్ సింగ్ పేర్కొన్నారు నదీప్రవాహానికి ఒడ్డు నిలబడగలదా అనే విషయం కచ్చితంగా చెప్పలేమని (శ్రీ) సింగ్ గతరాత్రి పి టి ఐ. విలేకరికి టెలిఫోన్ ద్వారా చెప్పారు నదికి గండ్లు పడకుండా చూడడానికి సకల చర్యలు గైకొనడం జరిగిందని ఆయన పేర్కొన్నారు

బాల్వావద్ద కోసీనది పడమటి ఒడ్డుకు గండి పడడం సంభవించిన పక్షంలో, ఉత్తర బీహార్‌లో మూడు నాలుగు వరదల చదరపుమైళ్ళ ప్రాంతంతీవ్రంగా నష్టపడగలదని అంటున్నారు. వేలాది ఎకరాలలో పంటలు వరద ప్రవాహంలో కొట్టుక పోగలవు.

ప్రాజెక్టు అధికారులు ఈ ప్రమాద పరిస్థితిపై జిల్లా అధికారులను, పోలీస్ అధికారులను, స్థానికప్రజలను హెచ్చరించారు.

పంజాబ్ హైకోర్టు న్యాయమూర్తిగా దయాశ్ శర్మనియామకం

న్యూఢిల్లీ ఆగస్టు 10 (యు ఎన్ ఐ)

(శ్రీ) పర్శుదయాశ్ శర్మను పంజాబ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా రాష్ట్రపతి నియమించారు. (శ్రీ) ప్రభుదయాశ్ శర్మ ఈ నెల 17వ తేదీ నుంచి 1966 మే 31 వ తేదీవరకు ఈ పదవిని నిర్వహిస్తారు

దక్షిణ కొరియా ప్రభుత్వ వ్యతిరేక కుట్రలో ముగ్గురికి మరణ శిక్ష

సియోల్, ఆగస్టు 10 (ఎ.ఎస్ ఎస్)

జనరల్ మంగ్ శ్రీ ప్రభుత్వాన్ని కూలదోయడానికి జరిపిన కుట్రలో పాల్గొన్నారనే కేరంపై లెఫ్టినెంట్ జనరల్ పార్కులిమ్‌కూ మరిద్దరు అధికారులకూ దక్షిణ కొరియా సైనిక న్యాయస్థానం నేడు మరణ శిక్ష విధించింది.

సెకండరీ స్టాయిలో మాతృభాషలోనే విద్యాబోధన

కేంద్ర మంత్రి హుమాయూన్ కబీర్ సూచన

మద్రాసు ఆగస్టు 11

లేతవయసులో ఉన్న బాలబాలికలకు పట్టములు (డిగ్రీలు) ఇచ్చే అధికారాన్ని (సద్ధతిని) వ్యక్తిగతంగా తాము వ్యతిరేకిస్తున్నట్లు కేంద్ర వైజ్ఞానిక పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ నిన్న ఇక్కడ తెలియచేసారు

వయసురాని బాలబాలికలను కాలేజీలలో చేర్చుకొనే విషయంలోకూడా తాము వ్యతిరేకిస్తున్నామన్నారు

కళాశాలలలో చేరే బాలబాలికల వయసు కనీసం 18 సంవత్సరాలైనా ఉండాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారాయన.

వాఙ్మయంలో ప్రఖ్యాత గ్రంథాలను కూలంకషంగా అధ్యయనం చేసిన విద్యార్థులకే పట్టము లివ్వాలని ప్రొఫెసర్ కబీర్ సూచించారు.

దక్షిణభారత బుక్ ట్రస్టు, తమిళ ప్రచురణల బ్యూరోలనుద్దేశించి భాషాంతరీకరణపై ఇక్కడ ఏర్పాటు చేసిన పాలుగు రోజుల గోష్ఠిని కేంద్ర మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ నేడు ప్రారంభిస్తూ లేతవయస్సులోనే విద్యనుగించుకొని కళాశాలలనుంచి బయటకు వచ్చిన విద్యార్థులు వారి వయస్సు 25 సంవత్సరాలు నిండకముందే వారికి సామర్థ్యాల పట్ల నిరుత్సాహ పడుతున్నారన్నారు.

సెకండరీస్కూళ్లలో చదివే విద్యార్థులకు విద్యాబోధన మాతృభాషలోనే జరగాలన్నారు హైస్కూళ్ళలోమాతృభాషద్వారా విద్యార్జన చేసిన విద్యార్థులు కళాశాలలో చేరిన తర్వాతఅక్కడ ఆంగ్లభాషలో జరిగే విద్యాబోధనను వారు అర్థం చేసికొన జాలరన్న విషయాన్ని యదార్థమే నన్నారాయన.

ప్రపంచ విశ్వవిదితమైన ఉత్తమ వాఙ్మయ గ్రంథాలు వివిధ భారతీయ భాషలలోకి భాషాంతరీకరణ జరిగితే అవి దేశానికి ఎంతో ప్రయోజన కారి కాగలవన్న అభిప్రాయాన్ని ప్రొఫెసర్ కబీర్ వెల్లడిస్తూనవిసిన వైజ్ఞానిక గ్రంథాలను భారతీయ భాషలలోకి భాషాను వాదం చేయవలసిందని అనువాదకులకు విజ్ఞప్తి చేసారు

భాషా వివాదాన్ని ఒక విపరీతవాదంగా వర్ణిస్తూ ఒక భాష మరొకభాషను అధిగమించదమనేది లేదన్నారాయన. ఉత్తమ వాఙ్మయాన్ని అందచేయడానికి అన్ని భాషలు క్రమ పద్ధతిలో ఒకేపాటి అభివృద్ధి చెందాలన్నారాయన

సామాన్యులకు అందుబాటులో ఉండే ధరకు వైజ్ఞానిక గ్రంథాలను ప్రచురించడానికి ముందుకు వచ్చే ప్రచురణసంస్థకు లేక సంఘాలకు ఆర్థిక సహాయంచేసే విషయాన్ని కేంద్రప్రభుత్వం పరిశీలించగలదని కేంద్రమంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ తెలిపారు.

మద్రాసు రాష్ట్ర ఆర్థిక విద్యాశాఖల మంత్రి శ్రీ యం. భక్తవత్సలం సెమినార్ ప్రారంభోత్సవసభకు అధ్యక్షత వహిస్తూ సెమినార్‌కు హాజరైన ప్రతినిధులు స్వజనాత్మక నిర్ణయాలు తీసుకోగలరని ఆశిస్తున్నామన్నారు.

గీతాభవన్‌కు శంకుస్థాపన

దక్షిణ మదరాసులోని అడయార్‌లో తాగూర్ అకాడమీ అంతర్జాతీయ సాంస్కృతిక కేంద్రం పేరిట నిర్మించ సంకల్పించిన గీతాభవన్‌కు కేంద్రవైజ్ఞానిక పరిశోధన సాంస్కృతిక వ్యవహారాలశాఖమంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ నేడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ ప్రసంగిస్తూ తాగూర్ దూరదృష్టిని ఆయన రచనలను, ప్రసంగాలను, ప్రస్తావించారు ఈ కార్యక్రమానికి ముందు తాగూర్ అకాడమీ అధ్యక్షులు శ్రీ కె రామస్వామిశాస్త్రి బంగారు జరిగల శాలువను కేంద్రమంత్రికి బహూకరించారు.

కాకినాడలో తంతి తపాలశాఖ ఉద్యోగుల ఊరేగింపు

నిర్బంధ పొదుపు పథకానికి వ్యతిరేకత

కాకినాడ, ఆగస్టు 10 (పి టి ఐ.)

తక్కువ వేతనముండే ఉద్యోగులను నిర్బంధపొదుపు పథకం నుండి మినహాయించాలని కరువుభత్య సమస్యను మధ్యవర్తి ద్వారా పరిష్కరించాలని కోరుతూ కాకినాడలో తంతితపాలా శాఖకు చెందిన 8 వ తరగతి 4 వ తరగతి ఉద్యోగులు పెద్ద పోస్టాఫీసు నుండి కాకినాడ విభాగపరిధులలో ఊరేగింపుజరిపారు

సాయంత్రం పాలమూరి పార్కులో బహిరంగ సభ జరిగింది.

తంతి తపాలశాఖ ఉద్యోగులసంఘం ఆంధ్ర ప్రాంతశాఖ అధ్యక్షులు శ్రీ సి. వి. కె. రావు ఈ సభకు అధ్యక్షత వహించారు. నిర్బంధ పొదుపు పథకాన్ని భారతదేశం మొత్తంమీద 22 లక్షలమంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఏకకంఠంతో ప్రతిఘటిస్తున్నారనీ, మధ్యవర్తి వ్యవస్థీకరం ద్వారా కరువు భత్యం సమస్యను పరిష్కరించాలనీ కోరుతున్నారనీ శ్రీ రావు తెలియజేసారు. ప్రభుత్వం వారు తమ ఉద్యోగుల కోర్కెలను ఆలోచించాలని ఆయన ఉద్ఘాటించారు.

కార్యదర్శి శ్రీ బి.వి రమణమూర్తి ప్రసంగిస్తూ ఇప్పటికే ఉద్యోగులు ప్రావిడెంటు ఫండ్ పథకం కొనసాగించారు. వారి దగ్గర 6 శాతం కిడుకున్నారనీ, వారిని నిర్బంధ పొదుపు పథకంలో చేర్చనవసరం లేదనీ ఉద్ఘాటించారు ధరలు పెరిగి ఉద్యోగుల జీవితాలు దుర్భరమై పోతున్నాయి. గనుక వారికి కరువు భత్యం సవరించవలసిన సమయం వచ్చిందన్నారు.

ఈ సమావేశంలో వారి కోర్కెలను పేర్కొంటూ ఉద్యోగుల సంఘం వారు ఒక తీర్మానాన్ని చేసారు.

బందిపోటు దొంగ కాశీరామ్ కాల్చివేత

గ్వాలియర్, ఆగస్టు 10 (యు ఎన్. ఐ)

పోలీసింగ్ బందిపోటు ముఠాకు చెందిన కాశీరామ్‌ను గత గురువారం వాడు చింద్ జిల్లాలోని బిహెరాగ్రామం వద్ద కాల్చివేసారు, సంఘర్షణలో బందిపోటు ముఠాకు చెందిన ఆయుధాలు పోలీసులకు చిక్కినవి.

పంచాంగం

సోమవారం

12-8-1963

శ్రీ క్రోధి కృతు సంవత్సరం శ్రావణ బహుళ అష్టమి రాత్రి 10-44 వరకు. భరణి పగలు 1-50 వరకు, వర్జ్యం రాత్రి 1-9 మొదలు 2-39 వరకు.

శ్రీకృష్ణ జన్మాష్టమి.

వ్యాపారస్తులకు: వెండి తెగి, వ్రత్తి నూలు నిలకడ, నూనెలు తెల్లనువ్వులు మంది వియ్యం ధర చురుకుగా ఉండును

రైతులకు: మా మూలు పనులు చూచుకొనుట మంచిది.

మంచిచెడ్డలు: ప్రయాణాలకు అధికారులను చూచుటకు, డబ్బు లావాదేవీలకు స్థిరాస్తి వ్యవహారాలకు. దస్తావేజులు వ్రాయుటకు నౌకరుతో వ్యవహరించుటకు మంచిదికాదు. దేవతారాధనలకు, వేదాంత విచారణలకు మాత్రం అనుకూలం.

అదృష్ట సంఖ్యలు:—6-1-4

భారత దేశంలో వ్యావసాయిక విద్య

భారతదేశం ఆహారపదార్థాల విషయంలో స్వయంసమృద్ధి సాధించడం అవసరం ఇది సాధ్యమయినంత త్వరగా స్వయం సమృద్ధి సాధించడం అవసరం ఇది సాధ్యమవాలి అంటే అత్యంత సమర్థులయిన వ్యావసాయిక శాస్త్రజ్ఞులకూ, అధ్యాపకులకూ శిక్షణ ఇచ్చే ఉత్తమ పదుపాయాలను యీ దేశంలో పెంపొందించుకోవడం తప్పనిసరి అవుతుంది. మన దేశంలోని పరిశీలనలలోకల్లా ప్రధానమయినది వ్యవసాయం. వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతుల పరిశీలనం సాగించాలి అంటే ఉన్నత విద్యాబోధనకు తగినన్ని సౌకర్యాలు కల్పించడం అతి ముఖ్యమన్న విషయాన్ని యీ నాడు అందరూ గుర్తించారు ఇలాంటి సౌకర్యాలు కల్పించే విషయమై ఇంత వరకూ జరిగిన కృషి ఏమిటో యీ వ్యాసంలో తెలుసుకోవచ్చు.

స్వతంత్ర భారతదేశంలో వ్యవసాయ శాస్త్రంలో ఉన్నత విద్యా సౌకర్యాలు ఎంతగానో వృద్ధి చెందాయి. నిజానికి వ్యవసాయ రంగం మొత్తం మీద ఉన్న అవసరాలకు తగట్టుగా అభివృద్ధి చెందిన విభాగం ఏదైనా ఉన్నదీ అంటే అది ఉన్నతవిద్యే. ఇంకా మరికొన్ని సంవత్సరాలపాటు ఈ అభివృద్ధి కొనసాగుతూనే ఉంటుంది కూడాను.

1947వ సంవత్సరంలో మనదేశం మొత్తంమీద వ్యవసాయ కళాశాలలు 17 ఉండేవి ఇప్పుడు 62 ఉన్నాయి 15 ఏండ్ల క్రితం పశువైద్య కళాశాలలు దేశంలో మొత్తం ఆరు మాత్రంఉండేవి. అలాంటిది వాటిసంఖ్య యీనాడు 18కి పెరిగింది వ్యవసాయ కళాశాలలో లోగడ డిగ్రీలు 1 500 మందిని మాత్రం తీర్చుకోవడానికి అవకాశం ఉండేది అలాంటిది ఇప్పుడు 7,500 మందిని తీర్చుకుంటున్నారు.

కాని పట్టభద్రులయినవారికి వ్యవసాయ శాస్త్రంలో ఉన్న అవసరాలకు తగినంత మందికి శిక్షణా సౌకర్యాలు కల్పించడం తేలిక పని కాదు ఈ కార్యక్రమాన్ని అమలుజరపడానికి కావలసిన సొమ్ము తరిపీదు పొందిన నిపుణులు అందుబాటులో లేకపోవడం ఆటంకాలుగా ఉన్నాయి. ఈ సమస్యలను తొలగించడానికి కృషి జరుగుతున్నాము మనం రాక్ ఫెల్లర్, ఫోర్డు ఫౌండేషన్‌లవంటి ధార్మిక సంస్థలూ మరికొన్ని విదేశ సంస్థలూ యీ మన కృషికి తోడ్పడుతున్నాయి

ఇటీవల కొన్ని సంవత్సరాలుగా మన దేశంలో వ్యవసాయాభివృద్ధి పథకాలు త్వరత్వరగా అమలు జరుగుతూండటం తో వ్యవసాయ శాస్త్రపట్టభద్రులకి ఉద్యోగావకాశాలు విపరీతంగా పెరిగినాయి దీని పర్యవసానంగా దేశంలో కొన్ని చోట్ల చాలినంత సొమ్ముగానీ, తగినంత మంది అధ్యాపకులుగానీ, ఇతర సౌకర్యాలు గానీ లేకుండా అనేక వ్యవసాయకళాశాలలు పుట్టగొడుగులలాగా బయలు దేరాయి. పోయినేటు అసాములు సంస్థల అధ్యాక్షుల.

ఇలాంటి కళాశాలలలో అత్యధిక భాగం ఉత్తర ప్రదేశ్‌లో ప్రయివేటు సంస్థల యాజమాన్యాల ఏర్పాటయినవి. డిగ్రీకోర్సు వరకూ చేర్చేరు స్థాయిలలో వ్యవసాయ శాస్త్రంబోధించే కళాశాలలు ఈ రాష్ట్రంలో మొత్తం 28 దాకా ఉన్నాయి. అదృష్టవశాత్తు మిగతా రాష్ట్రాలలో వ్యవసాయ కళాశాలలో చాలా వాటిని, పశువైద్య కళాశాలలన్నిటిని అయా రాష్ట్ర ప్రభుత్వాలే నడుపుతున్నాయి.

మన దేశంలో జాగా హెచ్చుమందికి ఉపాధి లభించడానికి వీలున్నది. వ్యవసాయ రంగంలోనే ప్రజలకి అవసరమయిన ఆహారపదార్థాలలో అత్యధిక భాగం లభించేదికూడా వ్యవసాయంద్వారానే. వ్యావసాయిక విద్యకుగల ప్రాముఖ్యతను యీ బాడు సర్వత్రా గుర్తించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని మనంఇప్పుడు పరిధంగా రూపొందించుకుంటూ మో అనే దానినిబట్టే ముందుముందు, వ్యవసాయ రంగం పరికంగా పనిసాగిస్తుంది, ఎలా అభివృద్ధి చెందుతుంది అనేది ఆధారపడి ఉంటుంది.

ఈ వ్యవసాయశిక్షణాకార్యక్రమంలో అనలు తగినంత పటుత్వమూ, వాణ్యతా లేని పక్షంలో వ్యవసాయోత్పత్తి, పరిశోధన, విస్తరణ విద్యవంటి వీ రంగాలలోనూ కూడా క్రమేణా అభివృద్ధి సాధించడం అసాధ్యమయిపోతుంది ఈ కార్యక్రమాలన్నిటిలోనూ వ్యవసాయ పట్టభద్రులు కీలకస్థానం వహిస్తారు కనుక వీరికి శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని బహుకట్టుదిట్టంగా సమర్థవంతంగా సాగించడం అవసరం ఎంత ఎక్కువ మందికి తర్ఫీదు ఇవ్వగలుగుతున్నాము అని కాకుండా, ఇస్తూన్న శిక్షణ సాధ్యంగా ఉంటున్నదా అని చూచుకోవలసిఉంది.

ఇటీవల కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ విద్యాబోధనా విషయ లో గమనార్హమయిన పని ఒకటి జరిగింది మొత్తం దేశాన్ని ఐదు మండలాలుగా వర్గీకరించారు ఈ ఒక్కొక్క మండలాన్ని మన దేశంలోని 'ఫలాని' సంస్థకు. అమెరికాలోని ఫలాని సంస్థ తోడ్పడాలి అనే పద్ధతిన కుదుర్చుకున్న ఒప్పందంమేరకు నిర్దేశించే ఒక్కొక్క కళాశాలకు, యీ ఒక్కొక్క మండలాన్నీ జతపరిచారు. ఈ కళాశాలలు ఆయా ప్రాంతాలలో వ్యవసాయ, పశువైద్య కళాశాలలను అభివృద్ధిపరచడానికి సహాయ పడుతున్నాయి అమెరికానుంచి ఆ వ్యవసాయ శాస్త్రనిపుణులు అక్కడికివచ్చి పనిచేస్తున్నారు పరికరాలూ, పాఠ్యపుస్తకాలూ, పనిచేయు వంటివి కూడా అమెరికా నుంచి లభిస్తున్నాయి

పట్టభద్రులై ఉన్నవారికి వ్యవసాయ పశువైద్య శాస్త్రాలలో విద్యబోధించే పదుపాయాలు బాగానే ఎక్కువ అవుతున్నాయి. దేశం స్వాతంత్ర్యం పొందకపూర్వం ఇలాంటి శిక్షణా పదుపాయాలు చాలా స్వల్పంగాఉంటూ ఉండేవి ఈనాడు మన దేశంనుంచి అనేక మంది ప్రతిభావంతులయిన యువకులు బిటన్, అమెరికాలకూ, ఇంకా ఇతర దేశాలకూ వెళ్ళి మంచి తరిపీదు పొందుతున్నారంటే ఆశ్చర్యము ఏమీలేదు కాని అయా దేశాలలో స్థితిగతులకీ, వ్యవసాయ పద్ధతులకీ ఉష్ణమండల దేశాలతో పరిస్థితులకీ వేద్యపు పద్ధతులకీ ఎంతో తేడా ఉంది, కనక ఇక్కడ మన దేశంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఇక్కడ పండించే రకం పంటలను గురించి మంచి శిక్షణ ఇచ్చే అవకాశం ఉంటే ఎంతో ఉపయోగంగా ఉంటుంది

శిక్షణా పదుపాయాలు

భారత వ్యవసాయ పరిశోధనా మండలిలో శిక్షణా పదుపాయాలు బాగా ఎక్కువ అయినాయి. వ్యవసాయ శాస్త్రంలో పట్టభద్రులయి ఉన్నవారికి వేర్వేరు విభాగాలలో ఉన్నత శిక్షణ ఇచ్చేందుకుగాను 1958వ సంవత్సరం నుంచి విశ్వవిద్యాలయ హోదాగల వ్యవసాయ బోధనా సంస్థ పనిచేస్తున్నది. అమెరికాలోని ప్రముఖ వ్యావసాయిక విశ్వవిద్యాలయాలవారు అనురించే బోధనా విధానాలకీ మనదేశ పరిస్థితులకు తగట్టుగా సవరించి ఇక్కడ బోధనా సంస్థతో అవలంబిస్తున్నారు. దేశంలో ఇతరచోట్ల ఏర్పాటయ్యే ఇలాంటి శిక్షణా సంస్థలకు ఇది మార్గదర్శకం కాగలదు.

పోస్టు గ్రాడ్యుయేట్ విద్యాభ్యాసానికీ, పరిశోధనలకీ అనువయిన సంస్థలు దేశంలో ఇప్పుడు 26 ఉన్నాయి. పూనీనా 860 మందికి తరిపీదు ఇచ్చేందుకు వీటిలో సదుపాయాలు ఉన్నాయి, కర్షకులు తెలుసుకోవలసిన సమస్యలుగు విషయాలను ఇక్కడ బోధిస్తారు. ప్రస్తుతము దేశంలో దాదాపు ప్రతి రాష్ట్రంలోనూ వ్యవసాయ శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యాబోధనా సదుపాయాలు ఉన్నాయి.

ఇప్పుడున్న వ్యవసాయ పశువైద్య కళాశాలలలో పరిశోధనలకుగానీ, వ్యవసాయ సంబంధమయిన విస్తరణ కార్యక్రమాలను చేపట్టడానికిగానీ అవకాశాలు ఉండటంలేదు. కర్షకులలోగానీ, వారి నిమ్నవ్యయ సమస్యలతోగానీ, యీ కళాశాలలకు ప్రత్యక్ష సంబంధాలు ఏవీ ఉన్నట్లు కనిపించదు. అందుచేత ఇక్కడ ఇచ్చే శిక్షణ ప్రధానంగా సిద్ధాంత పరమయినదిగానే ఉంటున్నది. వ్యవసాయదారులు యథార్థంగాఎదుర్కోవలసి వస్తున్న సమస్యలు ఏమిటో, ఈసంస్థలకు తోచనట్లు లేదు. కనకనే మన దేశంలో వ్యవసాయశిక్షణా కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయాల విద్యాసంక్రమం పరిశోధన విద్యా విషయాలకు సంబంధించిన భారత-అమెరికా ప్రతినిధుల బృందం సమాజాభివృద్ధి వ్యవసాయాల సంస్థలంటి ముఖ్యమయిన సంస్థలు విమర్శించాయంటే వింత ఏమీలేదు ఈ రంగంలో పట్టభద్రులు పనిచేస్తున్న పరిస్థితినిబట్టే వారు ఆవిధంగా విమర్శించారు. శిక్షణా కార్యక్రమాలను కూలంకషంగా మార్చి పునర్వ్యవస్థీకరించక పోయినట్లయితే రైతాంగానికి గల అవసరాలు తీర్చడానికిగానీ, వ్యవసాయోత్పత్తిని బాగా చెప్పుకోతగ్గంతగా పెంచాలి అని ఈ దేశంలో నిర్ణయించుకున్న లక్ష్యాన్ని సాధించడానికిగానీ వీలుండదని వారంతా ఏకగ్రీవంగా అభిప్రాయం వెలిబుచ్చారు.

వ్యావసాయిక విశ్వవిద్యాలయం

అమెరికాలో ఉన్న మోస్తరు వ్యావసాయిక విశ్వవిద్యాలయాలంటూ ఏర్పడితే అందుబాటులో ఉన్నపాదన పద్ధతిలోనే వ్యవసాయరంగాన్ని తగినంత హెచ్చుగా అభివృద్ధిపరచడానికి యువజనులకి మెరుగయిన శిక్షణ యివ్వడానికీ అవకాశం ఏర్పడుతుంది. దేశ ఆర్థికాభివృద్ధికీ ప్రజల జీవన ప్రమాణాలు పెరగడానికీ అలాంటి విశ్వవిద్యాలయం కార్యత వహిస్తుంది.

ఇక్కడలోపించే విషయాలూ, అనుసరించే శిక్షణా కార్యక్రమంకూడా కర్షకుల అవసరాలను దృష్టిలో ఉంచుకునే తయారవుతాయి. విద్యార్థుల శక్తిసామర్థ్యాలను అంచనా వేయడానికి కూడా అనువయినవిగా ఉంటాయి

ఈ ఏర్పాటును భారతప్రభుత్వం ఆమోదించింది మూడవ ప్రణాళికాకాలంలో అలాంటి విశ్వవిద్యాలయాలు ఎనిమిది ఏర్పాటయ్యేందుకు పొమ్ము సమకూర్చింది వీటిల్లో పాలుగు ఉత్తర ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, ఒరిస్సా రాష్ట్రాలలో అప్పుడే పని ప్రారంభించాయికూడా. ఆంధ్రప్రదేశ్, మైసూర్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో వ్యావసాయిక విశ్వవిద్యాలయాలను నెలకొల్పేందుకు తగిన శాసనాలు చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కళ్యాణి విశ్వవిద్యాలయాన్ని త్వరలోనే వ్యావసాయిక విశ్వవిద్యాలయంగా మారుస్తారని అనుకున్నారు.

అమెరికాలోని "ఫలాని" సంస్థ దేశంలోని "ఫలాని" సంస్థకి సహాయం చేయాలి అంటూ కుదుర్చుకున్న ఒప్పందంద్వారా ప్రతిమండలంలోనూ విడివిడిగా కళాశాలలు కాకుండా వ్యవసాయిక విశ్వవిద్యాలయాలను అభివృద్ధిచేసేందుకు అమెరికా సహాయం

నౌకా రవాణా ఛార్జీల పెరుగుదల వల్ల ఎగుమతి వ్యాపారానికి దెబ్బ

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం ఆందోళన

న్యూఢిల్లీ ఆగస్టు 11 (పి టి ఐ)

నౌకలద్వారా వస్తువు దేశాలకు ఎగుమతి అయ్యే సరుకుల రవాణా ఛార్జీలను ఈనెల ఒకటవ తేదీనుండి పన్నెండున్నర శాతం పెంచుతూ ఇండియా-బ్రిటన్-యూరోప్ సమావేశం గైకొన్న ఏకపక్ష నిర్ణయంపట్ల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేడు ఆందోళన ప్రకటించింది.

కార్యవర్గసమావేశానికి ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహించారు. ఈ నిర్ణయం వల్ల ఇండియా ఎగుమతి వ్యాపారానికి గట్టి దెబ్బ తగలగలదని కార్యవర్గం తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చిందని ఒక ప్రతినిధి అన్నారు.

రవాణా ఛార్జీల పెరుగుదలవల్ల, విదేశాలలో పోటీ ఎదుర్కొనవలసిన ధరల స్థిరత్వం లేని సరుకుల ఎగుమతులు ముఖ్యంగా దెబ్బతిన గలవని కార్యవర్గం అభిప్రాయపడింది.

భారత నౌకా రవాణా ఛార్జీల కమిషన్ సిఫార్సులను పై సమావేశం పక్కనబెట్టినందుకు కూడా కార్యవర్గం హర్షం ప్రకటించింది.

రవాణా ఛార్జీల పెరుగుదల ఏడు సన్నకారు శాతం మించరాదనీ, మాలుబట్టలు గాముగనిపింది మొదలైన సరుకులకు ఈ హెచ్చింపు వర్తింపరాదని భారత నౌకా రవాణా ఛార్జీల కమిషన్ సిఫార్సు చేసింది.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రఘుబాబ్‌సింగ్ ఈ విషయంలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పరిశీలించే నిమిత్తం కార్యవర్గసమావేశం ప్రత్యేకంగా ఏర్పాటైంది. రవాణా, కమ్యూనికేషన్ల శాఖమంత్రి శ్రీ జగజీవన్‌రామ్, నౌకా వ్యవహారాలమంత్రి శ్రీ రాజ్ బహదూర్, అంతర్జాతీయ వాణిజ్య శాఖమంత్రి శ్రీ మహాబాయ్ సమావేశంలో పాల్గొన్నారు.

మరో భారతీయునికి ఐక్యరాజ్య సమితిలో ఉద్యోగం

పీట్లాంగ్, ఆగస్టు 10 (పాపెన్)

ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థవారు అస్సాం ప్రభుత్వ డిప్యూటీ ఫారెస్టు కన్సర్వేటర్ శ్రీ పి సి. గోస్వామిని భూసార పరిరక్షణ, అడవుల నిపుణుని ఉద్యోగంలో నియమించారు.

ఆయన అక్టోబర్ 1 వ తేదీన రోమ్‌లోని ఆహార వ్యవసాయ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగంలో చేరుతారు.

శ్రీ గోస్వామిని పై జీరియా ప్రభుత్వానికి అడవుల నిర్వహణకు ఉత్తర నైజీరియాలోని సోకోటో నది ప్రాంతంలో భూసార పరిరక్షణకు పథకం తయారు చేసి సలహాలను ఇచ్చేందుకు నియోగించవచ్చు.

హైదరాబాదు-మచిలీపట్టణం మధ్య రాత్రి ఎక్స్‌ప్రెస్ సర్వీసు

ఈనెల 15నుంచి నిర్వహించడానికి ఆర్. టి. సి. అధికారుల నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10

రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ ఈ నెల 15 నుంచి హైదరాబాదు-మచిలీపట్టణం మధ్య రాత్రి ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును ప్రవేశపెడుతున్నది. ఈ సర్వీసుకు చెందిన బస్సులు జగయ్యపేట విజయవాడ, పామర్రు, గుడివాడ ప్రాంతాల మీదుగామచిలీపట్టణానికి చేరుకొంటాయి హైదరాబాదు నుంచి మచిలీపట్టణం వరకు రాకపోకలు సాగించే ప్రయాణీకులవద్దకే బస్సులప్రయాణంలో అదనపు చార్జీలు వసూలుచేయరు. రాత్రిఎక్స్‌ప్రెస్‌బస్సు హైద్రాబాదులో రాత్రి 8 గంటలకు బయలుదేరి మర్నాడు ఉదయం 6-30లకు మచిలీపట్టణానికి చేరుతుంది. ఈబస్సులుజగ్గయ్యపేటలోనుగుడివాడలోను అరగంట పేపు ఆగుతాయి మచిలీపట్నంలో రాత్రి 8గంటలకు బయలుదేరిన ఈ ఎక్స్‌ప్రెస్ బస్సులు మర్నాడు ఉదయం 6-30లకు హైద్రాబాదుకు వస్తాయి.

ఆర్. టి. సి. అధికారులుహైద్రాబాదు జగ్గయ్యపేట విజయవాడ పామర్రు గుడివాడ మచిలీపట్టణంలలో ఈ బస్సులకు అడ్వాన్సుబుకింగ్ సౌకర్యాలను కల్పించారు, హైదరాబాద్ మచిలీపట్నంమధ్య హైదరాబాదు గుడివాడ మధ్య రాత్రిఎక్స్‌ప్రెస్ బస్సులపై ప్రయాణంచేస్తే ప్రయాణికులవద్ద టిక్కెట్టు చార్జీలక్రింద వరుసగా రూ12లు రూ 11-60నయా పైసలు వసూలుచేస్తారు.

'ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ ఇప్పట్లో జరిగే అవకాశం లేదు'

చైనా-రష్యా విభేదాలే అందుకు కారణమని శ్రీ డాంగే ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (యు. ఎస్. ఐ)

చైనా-రష్యాలకు మధ్య తీవ్రమైన సైద్ధాంతిక విభేదాల కారణంగా ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ జరగడంలో ఇంకా ఆలస్యం కావచ్చునని, భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యస్. ఎ. డాంగే నేడిక్కడ ప్రకటించారు.

ఉభయ దేశాలమధ్య పెచ్చు పెరిగిన విభేదాలు ఎంత తీవ్రస్థాయికి వెళ్ళిపోయినవో చెప్పడానికి అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపై చైనా వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు

శ్రీ డాంగే మాస్కో, ప్రాగ్ పర్యటనలు ముగించుకొని ఇటీవలే ఇక్కడికి తిరిగి వచ్చారు.

అంతర్జాతీయ రంగంలో కమ్యూనిష్టుపార్టీ ఎదుర్కొంటున్న సమస్యలను గురించి సోవియట్ కార్యకులతో తాను చర్చించానని చీలికలకు చారితియకుండా ఆ సమస్యలను ఎలా పరిష్కరించాలన్న విషయాన్ని గూర్చి ప్రధానంగా చర్చించామని శ్రీ డాంగే తెలియజేశారు.

నిన్న ప్రచార పత్రికలో ప్రకటించబడిన వ్యాసంలో పేర్కొన్నట్టు చైనా కమ్యూనిస్టు పార్టీ, భారత కమ్యూనిస్టుపార్టీ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకొంటున్న మాట నిజమేనని శ్రీ డాంగే ధ్రువీకరించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ అసలు కమ్యూనిస్టుపార్టీ యేకాదనివైనా కాకమూనిస్టుపార్టీ అభిప్రాయమైనట్టు ఆయన తెలియజేశారు. గతసంవత్సరం ఇండియా పైన చైనాచేసిన దాడివల్ల భారతకమ్యూనిస్టు పార్టీ అవలంభించిన వైఖరిని పునరుద్ఘాటించుకొని ఇండియా పార్టీ మార్క్సిజం-లెనినిజం మార్గాన్ని వదలిపెట్టి కేవలం ఒక ముఠాకింద తయారైనదని చైనా ప్రచారం చేస్తున్నదని దురదృష్టవశాత్తు దానికి డాంగే ముఠా అని పేరు పెట్టారని ఆయన అన్నారు.

తమపార్టీలో చీలికలు తీసుకురావడంలో చైనా పార్టీ విజయవంతం కాలేదని ఆయన అన్నారు.

జాతీయ కౌన్సిల్ తీర్మానానికి కట్టుబడిఉండని పార్టీ సభ్యులపై కఠిన చర్యలు తీసుకొనగలమని పార్టీనుండి తొలగించడానికి కూడా వెనుదీయబోమని ఆయన అన్నారు.

ఇండోనీషియాలో మలేసియా ప్రతిఘటన ఉద్యమానికి స్వస్తి

జకార్తా ఆగస్టు 11 రాయిటర్

మనిలాశిఖరాగ్రసభలో ఇండోనీషియా మలయా ఫిలిప్పైన్స్‌మధ్య కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి మలేసియా సమాఖ్య ఏర్పడనున్న దృష్ట్యా ఇండోనీషియా రాజకీయపార్టీలు తదితర సంస్థలు మలయాకు వ్యతిరేకంగా ప్రారంభించిన ప్రతిఘటనోద్యమాన్ని ఉపసంహరించుకున్నాయి.

తిరిగి ప్రతిఘటనోద్యమం ప్రారంభమైతే అది మలయాకు వ్యతిరేకంగా కాక బ్రిటన్‌కు వ్యతిరేకంగా కొనసాగగలదని దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు.

ఇండోనీషియా నాయకులు ఈ మధ్య మధ్యధరాసముద్రం గురించి ప్రసంగాలు ప్రారంభించారు. ఆగ్నేయాసియాలోని వర్గమాన దేశాలకు బ్రిటిష్‌సామ్రాజ్య వాదం నుండే ప్రమాదం కలదనివారు అభిప్రాయపడుతున్నారు.

మలేసియా సమాఖ్యపై బోర్నియోలో వచ్చేవారం ప్రజాభిప్రాయసేకరణ

కౌలాలంపూర్, ఆగస్టు 10 (రాయిటర్)

మలేసియా సమాఖ్యలో ప్రవేశించడంపై ఉత్తర బోర్నియో, సారవాక్ ప్రజల అభిప్రాయాలను సేకరించే కార్యక్రమాన్ని ఐక్యరాజ్యసమితి వచ్చేవారాంతంలో ప్రారంభించగలదని ఉన్నత అధికార వర్గాల వారు నేడు ఇక్కడ తెలిపారు.

వచ్చేనెల 7వ తేదీతో సమితి బృందం తన కార్యక్రమాన్ని పూర్తిచేయగలదని భావిస్తుయీ వర్గాలవారు అన్నారు.

పొన్నూరులో త్యాగరాజ గానసమాజం ఏర్పాటు

నిడుబ్రోలు, ఆగస్టు 10

కర్ణాటక సంగీతంలో అభిరుచికలిగి శాస్త్రాధ్యయనంచేసినవారికి ప్రోత్సాహకరంగాను, అభ్యాసం చేసేవారికి మార్గదర్శకంగానూ ఉండెందుకు, నిడుబ్రోలు పట్టణంలోని సంగీత ప్రియులు, కళాభి మానులు, గాయకులు కలిసి రిటైర్డు హైస్కూలు హెడ్ మాస్టరు శ్రీ ఆలూరి రామకృష్ణరావు అధ్యక్షతన త్యాగరాజ గానసభ సమాజము అనే పేరుతో సంఘాన్నొకదాన్ని గత వారంలో స్థాపించారు.

ప్రతి శనివారం సాయంసమయములందు. వివిధ కార్యాలయములలో ప్రవీణులైనవారు తమ విద్యను ప్రదర్శిస్తున్నారు. గత శనివారం జరిగిన సంగీత గోష్ఠిలో శ్రీ కాజేపల్లి శ్రీ కంఠ శాస్త్రి గాత్రం, శ్రీ వి. అయోధ్యరామయ్య కంజరా, శ్రీ ఆర్. నీలారామయ్య ఫిడేలు, శ్రీ ఆర్. బాగేశ్వరరావు, వాయులీనం, శ్రీ జి మల్లికార్జునరావు, కుమారి ఆలూరు పాల్గొని దివిమొదలగువారుపాల్గొనిత్యాగరాజనాదబ్రహ్మోపాసనచేశారు ప్రముఖ మార్దంగికులు శ్రీ ముద్దా సుబ్రహ్మణ్య శాస్త్రి ఈ సమాజాభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నారు.

పట్టణాలలోని కార్యాలయాలు, ప్రముఖులు సంగీత కళాభిజ్ఞులు ఈ సంగీత కార్యక్రమాలలో పాల్గొని, తమ ప్రోత్సాహాన్ని యిస్తున్నారు. సంగీత పాఠాన్ని చెప్పుతున్న బాల బాలికలకు ఈ కర్ణాటక సంగీత కార్యక్రమాలు చాలాఉపయోగకరంగా ఉంటున్నాయని చెప్పుకోవలసినదే.

హిందీ, ఉర్దూ భాషల కవయిత్రుల గోష్ఠి

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా హిందీ, ఉర్దూ కవయిత్రుల గోష్ఠి నొకదాన్ని యేర్పాటు చేసింది. 1968 ఆగస్టు 11 ఆదివారం సాయంత్రం 6-30 గంటలకు ఆకాశవాణి ఆడిటోరియంలో ప్రత్యేకంగా గమ్మత్తైనచలిగిన ప్రేక్షకుల యెదుట ఈ గోష్ఠి జరుగుతుంది. శ్రీమతి సుమిత్ర కుమారినిన్హా, శ్రీ మతి రామ్‌సింగ్, శ్రీమతి కీర్తి చౌదరి, శ్రీమతి జకియ సుల్తానా, శ్రీ మతి ముంతాజ్‌మీర్జా, శ్రీమతి సయీదా ఫర్హాన్ మొదలైన ప్రఖ్యాతివహించిన కవయిత్రులు ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

ఈ గోష్ఠి తాలూకు రికార్డు చేయబడిన చర్చలు అదే రోజున రాత్రి 9 45 గంటల నుంచి 11.15 గంటల వరకు ప్రసారం చేయబడుతాయి.

ఇండియాలో సింహళ హైకమిషనర్‌గా అమర్ సింగ్ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 10 (పి.టి ఐ.)

భారతదేశంలో సింహళ హైకమిషనరుగా శ్రీ హమిల్టన్ పిల్లే అమర సింగ్‌ని నియమించారు.

60 సంవత్సరాల వయస్సుగల శ్రీ అమర్ సింగ్ 1937 నుండి సింహళ ప్రభుత్వంలో వివిధ ఉన్నత పదవులను నిర్వహించారు.

లలితకళా అకాడమీ స్థాపనకు మహారాష్ట్ర ప్రభుత్వం యోచన

అమరావతి, ఆగస్టు 11

ఒక లలితకళా అకాడమీని నెలకొల్పడానికి మహారాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ ఉపమంత్రి శ్రీ కల్యాణరావ్ పాటిల్ నిన్న రాత్రి ఇక్కడ అన్నారు. విదర్భ సంగీత విద్యాలయం విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు.

భారత భూభాగంలో అక్రమంగా ప్రవేశించిన ముస్లింల బహిష్కరణ

జనసంఘ కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పి టి ఐ)

ఇండియా ప్రాంతంలోనికి అక్రమంగా ప్రవేశించిన ముస్లిం లందరినీ వెంటనే తరిమి వేయాలని భారతీయ జనసంఘ కార్యవర్గం ఒక తీర్మానంద్వారా ప్రభుత్వాన్ని కోరింది.

అస్సాం ప్రాంతంలోకి ప 10 లక్షలో తక్కువగాకుండా, త్రిపుర ప్రాంతంలోకి రెండున్నరలక్షలకు తగ్గకుండా పాకిస్తానీ ముస్లిములు అక్రమంగా ప్రవేశించారని, పశ్చిమ బెంగాల్ ప్రాంతంలోకి కూడా భారీ సంఖ్యలో ముస్లిములు అక్రమంగా ప్రవేశించారని తీర్మానంలో పేర్కొన్నారు.

ఇండియా పాకిస్తాన్ సరిహద్దు రక్షణ బాధ్యత కేంద్ర ప్రభుత్వం స్వయంగా తీసుకోవాలని ఇండియా ప్రాంతాలలోనికి అక్రమంగా ప్రవేశిస్తున్న ముస్లిములను నిరోధించాలని, అక్రమ ప్రవేశాలకు వ్యతిరేకంగా కఠిన చర్యలు గైకొనాలని జనసంఘం కోరింది

పాకిస్తాన్ నుండి హిందువులను బలవంతపు చిత్రహింసలకు గురిచేసి తరిమివేస్తున్నందువల్ల, అలా తరిమివేయబడినవారి పునరావాసంకోసం పాకిస్తాన్ భూభాగం నుండి కొంత భూమిని ఇండియాకు ఇవ్వవలసిందిగా పాకిస్తాన్‌ను కోరాలని కూడా జన సంఘం ప్రభుత్వాన్ని అర్థించింది.

రాజ్యాంగంలోని 370వ సూత్రాన్ని తొలగించడం ద్వారా కాశ్మీర్ కుగల ప్రత్యేక ప్రతిపత్తిని తొలగించాలనికూడా జన సంఘ కార్యవర్గం మరో తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని కోరింది.

శానిటరీవేర్
-విట్రియస్ చైనా

ది
హిందుస్తాన్
సైనోఫోర్స్ లిమిటెడ్
(సైనోఫోర్స్ లిమిటెడ్
ఇంగ్లాండ్
వారి
సహకారంతో)
ఇప్పుడు సమర్పిస్తున్నారు
మంచినాణ్యతగల
విట్రియస్
చైనా
వాష్ బేసిన్లు
సింక్స్ * యూరినల్స్
క్లోసెట్స్ * సిస్టర్న్స్
మొదలైనవి

ఆకర్షణీయమైన డిజైన్లు
అదనపు దృఢతరము
నాన్-క్రేజింగ్
ఏసిడ్ రెసిస్టింగ్
మీకు కావలిసిన వాటిని
రెడీ స్టాక్‌నుండి కొనండి:
విసుభాయ్
చందూలాల్
అండ్ కో
ఆక్ టెస్టాస్ సిమెంటు పైపులు,
లీడ్ పైపులు స్టీల్ వేర్ పైపులు
కాస్ట్ ఐరన్ పైపులు మరియు టాటా
ఎస్. అండ్ ఎల్ తయారి గాల్వనైజ్డ్ ఐరన్ పైపులకు కూడా
స్టాక్లు.
షోరూము 63 నాగ్ దేవీ స్ట్రీట్
బొంబాయి. 8 బి.ఆర్
ఫోన్: 324252

విజ్ఞులైన స్త్రీలు ఎల్లప్పుడూ
'న్యూలుక్' బ్రేసియర్లనే
ఎంచుకోడానికి కారణం
* అవి సరిగ్గా సరిపోతాయి
* ఉన్నతమైన నాణ్యతగలవి
* అపురూపమైన నమూనాలు

New look
NO COMPLAINT BRASSIERE
ప్రసిద్ధ స్టోర్లలోనూ దొరుకును
మూలాధారములు:
1. పైలో ప్రైవేటు లిమిటెడ్
2. డ్రెస్ కార్నర్, రాజమండ్రి
లక్ష్మీ కార్నర్
(NSA)

నౌకాదళ సిబ్బంది సమ్మె

ఆగస్టు 12 నుండి ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (యు. ఎస్. ఐ)

నౌకాదళ సిబ్బంది సమ్మె ఆగస్టు 12 నుండి ప్రారంభమవుతుందని ఆ సంఘం నాయకులు ఇక్కడ ప్రకటించారు.

సిక్కిమ్ సమీపంలో చైనా సేనల కేంద్రీకరణ

గాంగ్‌టాక్, ఆగస్టు 11

సిక్కిమ్‌ను ఆనుకొని ఉన్న చుంబీ లోయలో చైనా సేనలను కేంద్రీకరిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా ఇక్కడికి అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

చైనీయులు కొత్త రోడ్లు నిర్మిస్తున్నదనీ, బ్యారక్స్‌లు శిబిరాలు, వెలకొల్పుతున్నదనీ ఈ వార్తలు తెలుపుతున్నవి చైనీయులు, టిబెట్ నిమానవలాన్ని కూడా నిర్మిస్తున్నట్టు తెలుస్తున్నది.

బేసిక్ శిక్షణాలయంలో వన మహోత్సవం

సూర్యాపేట, ఆగస్టు 10

ప్రభుత్వ బేసిక్ శిక్షణాలయంలో అధ్యాపకులు తదితరులుకలసి వనమహోత్సవం జరిపారు. మొక్కలను నాటుటకు ముందు "వనమహోత్సవ" ప్రాముఖ్యతనుగూర్చి ఉపన్యాసాలుజరిగాయి తరువాత 140 మొక్కలను అవరణలో నాటారు.

సైగాన్ బౌద్ధుల ప్రాణత్యాగ యత్నాల నిలిపివేత

సైగాన్, ఆగస్టు 10 (ఎ. ఎప్. పి.)

హ్యూనగరంలో ముగ్గురు బౌద్ధ యువకులు తమ్ము తాము నిప్పు అంటించుకుని ప్రాణత్యాగం చేయడానికి సిద్ధపడగా ఆఖరి క్షణంలో ఆపుదేయ బడ్డారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది హ్యూనగరంలోని ఒక బౌద్ధ దేవాలయంలో 100 మంది బౌద్ధ విద్యార్థులు కొన్ని రోజులుగా పాగిస్తున్న నిరాహార దీక్షను వెంటనే విరమించవలసిందిగా వివిధ మతవర్గాల కమిటీ ఆదేశించింది.

ప్రాక్పశ్చిమ రాజ్యాల సామరస్య సాధన యత్నాలలోద్వితీయ ఘట్టానికి సన్నాహాలు

వాషింగ్టన్, ఆగస్టు 11 (ఎ పి)

రష్యా, చైనాలమధ్య పూర్తిగా తెగదెంపులైనట్టు ప్రపంచమంతటా ప్రచారమవుతున్నా, అవి అసాధ్యానికి వచ్చినట్టు భావించరాదనీ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం విచ్ఛిన్నం కాకుండా నివారించడానికి ఆ రెండు దేశాలు సర్వవిధాలా యత్నించగలవనీ అమెరికా ఉన్నతాధికార వర్గాలవారు భావిస్తున్నారు.

రష్యా-చైనా సంబంధాల ప్రభావం పశ్చిమ రాజ్యాలపట్ల కమ్యూనిస్టుకూటం అవలంభించే వైఖరిపై ఉంటుంది అణ్వస్త్ర పరీక్షల పాక్షికనిషేధఒప్పందం అనంతరం తదితర సమస్యలపై జరిగే ప్రాక్పశ్చిమ సంప్రదింపులపై కూడా రష్యా చైనా వివాదం ప్రభావం చాలా వరకు ఉంటుంది.

గతవారం మాస్కోలో పర్యటించిన కృశ్చేవ్, తదితర అగ్రసోవియట్ నాయకులతో సమాలోచనలు జరిపిన డీన్ రస్క్ నేడు వాషింగ్టన్‌కు చేరుకొంటారు. ప్రాక్పశ్చిమ రాజ్యాల సమాలోచనలు రెండవ ఘట్టానికి ఆకారం ఎంతవరకు ఉన్నదనే విషయంపై ప్రెసిడెంట్ కెన్నెడీకి మాస్కో దౌత్యవర్గాలను డీన్ రస్క్ వివరిస్తారు.

అయితే అణ్వస్త్ర ఒప్పందంపై ప్రాథమిక సంప్రదింపులను ఒయ్యవడంగా జరిపి కొంతకాలం క్రితం తిరిగివచ్చిన హారిమన్ కన్నా డీన్ రస్క్ కొత్తగా తెలియజేసే అంశాలేమీ ఉండక పోవచ్చు. అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంపై సంతకాలు జరిగిన మీదట ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య నిర్యుద్ధ సంధిగాని ప్రకటన గాని జరగాలని కృశ్చేవ్ దృఢ సంకల్పంతో ఉన్నారు, అయితే గత వారంలో కెన్నెడీ సూచించినానిర్యుద్ధ ప్రకటనతో కృశ్చేవ్ సంతృప్తి చెందేలా కనిపించడం లేదు

పశ్చిమ బెర్లిన్‌కు సమగ్ర రక్షణలు కల్పించడానికి, యూరప్‌లో యుద్ధ ప్రమాదాన్ని నివారించడానికి నిర్దిష్టమైన చర్యలకు కృశ్చేవ్ అంగీకరించనిచో నిర్యుద్ధసంధి ప్రతిపాదనకు కెన్నెడీ ప్రభుత్వం సమ్మతించబోదు. అదేగాక ఈ విషయంలో అమెరికా పైకొనే చర్యలయినా మిత్రరాజ్యాన్ని ఆమోదించవలసి వున్నదని కెన్నెడీ స్పష్టీకరించారు.

వీటన్నిటిదృష్ట్యా ప్రాక్పశ్చిమ సంప్రదింపులభవితవ్యం చాలా అస్పష్టంగా ఉన్నది. వచ్చే వారంలో సమితి జనరల్ అసెంబ్లీవార్షిక సమావేశాలసందర్భంగా అమెరికారష్యా తదితర ప్రధాన రాజ్యాల విదేశాంగ మంత్రులు వాషింగ్టన్‌లో తిరిగి కలుసుకొన్నప్పుడు ప్రాక్పశ్చిమ సమాలోచనలలో ద్వితీయ ఘట్టం ప్రారంభంకావచ్చు. కమ్యూనిస్టుచైనా కూడా రష్యాకు మధ్య చైనాకు పశ్చిమ రాజ్యాలకు మధ్య సంబంధాలు సమీపించే సూచనలు అధికంగా ఉన్నాయి.

కమ్యూనిస్టు చైనా సాధన సంపత్తి రాజకీయ ఆర్థిక సమస్యలను పరిశీలించిన పిమ్మట అమెరికన్ అధికార వర్గాలవారు ఈ క్రింది అభిప్రాయాలను ప్రకటిస్తున్నారు.

ఆహారం, తదితర జీవితావసరవస్తువుల కొరతదృష్ట్యాక మ్యూనిస్టేతర రాజ్యాలతో చైనా తన వాణిజ్యాన్ని కొనసాగించడమే కాక వ్యాప్తి చేసుకోవడానికి యత్నిస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా పశ్చిమ రాజ్యాల నుండి ప్రత్యేకించి కెనడా నుండి భారీ ఎత్తున చైనా గోధుమలను, కొనుగోలు చేసింది. ఈ ఆర్థిక ఒత్తిడుల వల్ల చైనా దుస్సాహసాలకు పూనుకొనే విషయం చైనాలో కొంత వరకు సంకోచించవచ్చు

అమెరికా సైనికబలం పట్ల పెకింగ్ ప్రభుత్వానికి భయంలేకపోలేదనే విషయం చైనీస్ దౌత్యాధికారులు పశ్చిమరాజ్యాల వారిని కలుసుకోవడం సంభవించిన సందర్భాలలో వ్యక్తంకాక పోలేదు.

కొరియా, ఆగ్నేయ ఆసియా, ఇండియా ఉత్తర వియత్నాంలలో ఉద్రిక్త పరిస్థితిని తీవ్రస్థాయిలో కొనసాగించినా భారీ యుద్ధానికి మాత్రం కమ్యూనిస్టు చైనా పూనుకొనే అవకాశం లేదు. పశ్చిమ రాజ్యాలు సత్యేక్షించి అమెరికా ప్రత్యక్షంగా అభయం ఇచ్చిన దేశాలవిషయంలో తాము చేయగలిగిదేమీ లేదనికూడా చైనా గ్రహించింది.

రష్యాలో అయినా బాహాటంగా సమీకరణకు చైనా సంసిద్ధంగా లేదు మాస్కో పెకింగ్ వాయకత్వాలు తలో విధంగా అన్వయాలు చెబుతున్నా మార్క్సిజమో తమ పథంగాఉ రెండు దేశాలు స్వీకరించాయి

అంతేకాక మిగిలిన ప్రపంచ రాజ్యాలన్నిటికీ వ్యతిరేకంగా చైనా రష్యా పదిస్వర రక్షణ సంధి కుదుర్చుకొన్నామనేది మరువరాదు

గతనెలలో మాస్కోలో జరిగిన సైద్ధాంతిక చర్చలు భగ్నం కావడంతో రష్యా చైనాలమధ్య తెగదెంపులు జరిగినట్టు బహుళంగా ప్రచారం జరుగుతున్నది అయితే ముందుముందు రష్యా చైనా సంబంధాలు ఆచరించి ఏవిధంగా పరిణమించనున్నాయనేది నేడు పూర్తిగా అనిశ్చితం.

రష్యా చైనామధ్య దౌత్య సంబంధాలకు స్వస్తిచెప్పుకోవడం జరిగినా చానిని తెగదెంపులుగా, భావించరాదని కమ్యూనిస్టు రాజ్యాలమధ్య సంబంధాలు పార్టీస్థాయిలోనే అత్యంత ప్రధానమని హాషింగ్ గ్టన్ అధికారులు భావిస్తున్నారు.

ఒకరి పతనంలేక, నాశనాన్ని మరొకరు కాంక్షించే స్థితికి రానిచే రష్యా, చైనా వాయకత్వాలు పూర్తిగా విడిపోయాయని చెప్పడానికి వీలులేదని ఇక్కడి ప్రభుత్వ వర్గాల అభిప్రాయాలు. చైనా రష్యా పరస్పర రక్షణ సంధిని రద్దుచేసుకోవడమే పెకింగ్ మాస్కోలు పూర్తిగా భిన్న మార్గాలను ఎంచుకొన్నాయనే దానికి బహిరంగా చిహ్నం.

కమ్యూనిస్టు కూటంలో కెల్లా బలవత్తర దేశమైన రష్యా రక్షణ సంధిని తోసి రాజంటుందా అనేది ప్రశ్న అదిగాక చైనా కూడా దానికి కాండిస్తుందనడం సందేహాస్పదం. ఆలాంటి చర్య తమ ఉభయులకు శ్రేయస్కరం కాదని మాస్కో, పెకింగ్ లకు విదితమే.

రష్యా-చైనా స్పర్థలు రచ్చకెక్కిన పిమ్మట వాయకులు అమెరికాతో సంబంధాలు నెలకొల్పుకోవడానికి యత్నించవచ్చనే ఊహాగానాలు తూర్పు యూరపియన్ కమ్యూనిస్టు రాజ్యాలలో చెలరేగాయి. అలాంటి సంకల్పమే పెకింగ్‌కు ఉంటే కృశ్చేవ్ చర్యకు ప్రతిగా అణ్వస్త్ర పరీక్షల నిషేధంవంటి ప్రతిపాదనను ప్రకటించి పశ్చిమ రాజ్యాలతో సంప్రదింపులు ప్రారంభించడానికి యత్నించడమే ప్రత్యేక మార్గం.

నగరంలో ప్రిన్స్‌కరీం ఆగాఖాన్ 'ఇమాయత్' దినోత్సవం

పెర్సీస్ హోటలులో విందుకు గవర్నర్ ప్రభృతులు హాజరు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11

ఇంట నగరంలోని స్థిరమై, ఇమామీ ఇస్మాయిలీ తెగకు చెందిన ముస్లిములు ప్రిన్స్ కరీం ఆగాఖాన్ ఇమామ్ పదవీ స్వీకార మహోత్సవం జరుపుకొన్నారు.

ఈ సందర్భంలో నిన్న రాజ్‌భవన్‌లో "పెర్సీస్"లో జరిగిన విందుకు రాష్ట్ర గవర్నర్, జనరల్ శ్రీ యస్. యం. శ్రీనగేశ్ ఇంకా అనేక పురప్రముఖులు హాజరైనారు.

ఖాన్ బహదూర్ కాస్మ్ మహమ్మద్ అలాఉద్దీన్, జాఫర్ భాయి అబుల్లా గవర్నరుకు స్వాగతం చెప్పారు.

విశ్వ ఇమామి ఇస్మాయిలీ తెగకు ప్రిన్స్‌కరీం ఆగాఖాన్ 49వ ఇమామ్ మొట్టమొదటి ఇమామ్ మహమ్మద్ ప్రవక్త అలుడైన హజరత్ అలీ,

ప్రిన్స్‌కరీం 1957 జూలై 11వ తేదీన ఇమామ్ పదవి నధిష్ఠించారు. ప్రతి సంవత్సరం ఈ తేదీనాడు ఇమామత్ దినోత్సవ వేడుకలు జరుపుకొంటూ ఉంటారు.

ఈ సంవత్సరం ఆగాఖాన్ ఆదేశాన్ని అనుసరించి ప్రపంచమంతటా ఆగస్టు 10, 11 తేదీలలో ఈ వేడుకలు జరుపుకున్నారు.

రాష్ట్రంలో మద్రాసు గవర్నర్ పర్యటన

మద్రాసు ఆగస్టు 10 (యు యస్. ఐ)

మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురామ్ మేధీ సతి సమేతంగా నేటి సాయంత్రం విమానంలో హైదరాబాదు వెడతారు మెహిదీ నవాజ్‌జంగ్ గడిపే అయిదు రోజులలో నాగార్జునసాగర్, శ్రీశైలం సందర్శించిన అనంతరం ఈ నెల 22వ తేదీ రైలులో మద్రాసుకు తిరిగి వస్తారు.

పాఠశాల విద్యార్థుల సమ్మె

ఆగస్టు 12 నుండి ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (యు. ఎస్. ఐ)

పాఠశాల విద్యార్థుల సమ్మె ఆగస్టు 12 నుండి ప్రారంభమవుతుందని ఆ సంఘం నాయకులు ఇక్కడ ప్రకటించారు.

1970-71 వ సంవత్సరంలో 230 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 11 (పి.టి ఐ)

1970-71వ సంవత్సరానికి దిగువ పేర్కొన్న ఉత్పత్తి లక్ష్యం అవసరం కాగలదని వాలుగవ పంచవర్ష ప్రణాళికలో ఉక్కు ఉత్పత్తి పథకాలకు సంబంధించిన సారధ్య బృందం తీర్మానించింది ఉక్కు దిమ్మెలు: 180 లక్షల టన్నులు

భారీ, మధ్యతరహా పరిశ్రమలకు: 40 లక్షల టన్నులు పరికరాలకు ఉపయోగించే ఉక్కు, మిశ్రమం, ఇతరరకాల ఉక్కు: 10 లక్షల టన్నులు.

ఈ సారధ్య బృందం దీనికి సంబంధించిన వివిధ ఉపసంఘాలు ఈ నెల 6వ తేదీనుండి 9వ తేదీ వరకు ఇక్కడ సమావేశమై ఉక్కు అవసరాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించాయి.

180 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి రెండు కొత్త టన్న

మంత్రుల రాజీనామా విషయంపై ఈ నెల 20న నెహ్రూ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

సీనియర్ కాంగ్రెసు వాదులు పదవీ త్యాగం చేసి, పూర్తిగా పార్టీ కృషికి అంకితం కావాలని ఎ ఐ సి సి అమోదించిన చరిత్రాత్మకమైన తీర్మానాన్ని అమలుపరించి, రాష్ట్రాల ముఖ్యమంత్రులూ, కేంద్ర మంత్రులూ తమ రాజీనామాలను లాంఛనప్రాయంగా ప్రధాని నెహ్రూకు సమర్పించగలరని తెలుస్తున్నది

రాష్ట్ర ముఖ్యమంత్రులు నిన్న సాయంత్రం ప్రధానితో కలుసుకొని కామరాజ్ సూత్రంపై ఎ ఐ సి సి చేసిన తీర్మానానికి సంబంధించిన వివిధ సమస్యలను పరిశీలించారు రాజీనామాలు సమర్పించడానికి కాము సిద్ధంగా ఉన్నట్టు కూడా వారు నెహ్రూకు తెలియచేసారు

మంత్రుల రాజీనామాలలో వేటిని ఆమోదించాలో, వేటిని ఆమోదించకూడదో అన్న విషయంపై ప్రధాని ఈ నెల 20 వ తేదీనాటికి తుదినిర్ణయం గైకొనగలరని తెలుస్తున్నది అరోజునే వర్కింగ్ కమిటీ కూడా సమావేశమై ఈ రాజీనామా విషయాన్ని తదితర విషయాలుకూడా పరిశీలించి ఒక తుదినిర్ణయాన్ని గైకొంటుంది.

ఎ ఐ. సి. సి చరిత్రాత్మకమైన ఈ నిర్ణయాన్ని ఈరోజు చాలా "శుభదినమని కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అభివర్ణించారు.

కోమారెడ్డి హైస్కూలు విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం

కామారెడ్డి, ఆగస్టు 10

కామారెడ్డి జిల్లా పరిషదున్నత పాఠశాలలో కి వ తేదీ పాఠశాల విద్యార్థిసంఘానికి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. తోసేఫ్ అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిగినది.

ప్రముఖుల ప్రసంగాల తర్వాత కొత్తగా ఎన్నికైన విద్యార్థిసంఘ సభ్యులంతా వేదికపైకివచ్చి పాఠశాల అభివృద్ధికి తమ శక్త్యానుసారం కృషిచేయగలమని ప్రమాణాలుచేశారు

విద్యార్థిసంఘ అధ్యక్షుడగు సి. కాలయ్య ఉపకారిణిని విద్యార్థి సంఘం తరపున సమాధానమిచ్చాడు

ప్రధానోపాధ్యాయులగు శ్రీ కె కొండలరావు. అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. గత సంవత్సరం నిజామాబాదుజిల్లాలో కామారెడ్డి హైస్కూలు "హెచ్. ఎస్. సి" పరీక్షల్లో 51 శాతం విద్యార్థులను ఉత్తీర్ణులుగాచేసి ప్రథమంగా వచ్చిందని గర్వపడుతున్నానని తాను స్కూలుకు కొత్తగా వచ్చినప్పటికీ కామారెడ్డి హైస్కూలు ముందుముందు గతంకంటే మంచి పేరు సంపాదించుకోవేలా ప్రయత్నం చేయగలనని అన్నారు. అధికారులను, ప్రస్తుతమున్న పాఠశాల భవనాలను అభివృద్ధిగావించి విద్యార్థులకు ఎక్కువ వసతి కల్పించడానికి ప్రయత్నించాలని కోరారు.

శ్రీ జోసెఫ్ (జిల్లా విద్యాశాఖాధికారి) గూడా ప్రధానోపాధ్యాయులు తెలియజేసినట్లుగా జిల్లాపరిషద్ విద్యాశాఖ డిప్యూటీ సెక్రెటరీ స్థాయి కమిటీలో వత్తిడితెచ్చి భవన నిర్మాణంలో సహాయపడవలసినదిగా కోరారు.

శాశ్వత కె రాంచంద్రం (విద్యార్థి సంఘ కార్యదర్శి) వందన సమర్పణగావించారు. జనగణమన గీతం బ్యాండు బృందంవారు బ్యాండుపై ఆలాపించగా సభ ముగిసింది.

సుల్తాన్ బజార్ గవర్నమెంటు హైస్కూలు విద్యార్థులఅసోసియేషన్

హైదరాబాద్, ఆగస్టు 10 (ఎ.ఎన్ ఎస్)

సుల్తాన్ బజారులోని గవర్నమెంటు హైస్కూలు విద్యార్థుల అసోసియేషన్ ప్రారంభోత్సవం నిన్న జరిగింది. కార్పొరేషన్ స్టేటివ్ అసెంబ్లీ డిప్యూటి స్పీకర్ శ్రీ వానుదేవ నాయక్ ప్రారంభోపన్యాసం చేశారు.

శ్రీ నాయక్‌కు హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ ఎస్. రామదాస్ స్వాగతంచెప్పారు అసోసియేషన్ అధ్యక్షులు మాస్టర్ జి మల్లేశం నివేదికను చదివారు, సంయుక్త కార్యదర్శి వందన సమర్పణచేశారు.

ఎల్లందు గ్రామంలో అగ్ని ప్రమాదంవల్ల 12 ఏళ్ళ బాలిక మృతి

హైదరాబాద్, ఆగస్టు 10 (ఎ.ఎన్ ఎస్)

వెల్గొండ జిల్లాలోని ఎల్లందు గ్రామంలో తటస్థించిన అగ్ని ప్రమాదంవల్ల ఒకామె పన్నెండు సంవత్సరాల వయసుగల ఆమె కుమార్తెల శరీరాలు మంటలవల్ల గాయపడినట్టు యివ్వాళ యిక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది పన్నెండు సంవత్సరాల వయసుగల బాలిక నల్గొండ ఆస్పత్రిలో మరణించింది

ఈ బాలిక, గుడిపెలో దీపం వెలిగించటానికి ప్రయత్నంచేస్తూవుండగా, ప్రమాదవశాత్తు దీపం, శిరసాభాయులు డబ్బాపై వున్న వస్త్రంమీద పడింది దీనివల్ల అగ్ని ప్రమాదం తటస్థించింది పోలీసులు కేసు నమోదుచేసారు

శిరికొండలో సబ్ పోస్టాఫీసు

మార్యాపేట ఆగస్టు 10

మార్యాపేట తాలూకాలోని శిరికొండ గ్రామంలో ఉన్న ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ బ్రాంచి పోస్టుఆఫీసు ఆగస్టు ఒకటవ తేదీన డిపార్టుమెంటల్ సబ్ పోస్టుఆఫీసుగా మార్చబడినది.

శిరికొండ సబ్ పోస్టు మాస్టరుగా శ్రీ కె విరభద్రయ్య నియమింపబడినారు

దలైలామాతో సిక్కిం మహారాజకుమార్ చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10 (పి టి ఐ)

సిక్కిం మహారాజకుమార్ పాండవ్ నామ్‌గ్యాల్ నిన్న మూడు గంటలపేపు దలైలామాతో ఇక్కడి ధర్మశాలలో సమావేశం జరిపారు

సిక్కింలోని టిబెట్ శరణార్థుల పునరావాసానికి సంబంధించిన సమస్యలపై తాము దలైలామాతో చర్చించినట్లు ధర్మశాలనుండి కేడిక్కడికి వచ్చిన మహారాజకుమార్ పి టి. ఐ విలేకరితో చెప్పారు ఇతర విషయాలతోపాటు దలైలామాతో బౌద్ధమతము గురించి కూడా శ్రద్ధతో కూడి సఫలమైన ప్రసంగాలనుజరిపినట్లు ఆయన తెలియజేసారు

సిక్కింలోని టిబెట్ శరణార్థుల పునరావాసానికై సిక్కిం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తాను దలైలామాకు వివరించినట్లు ఆయన చెప్పారు టిబెటన్ శరణార్థులనుగురించి దలైలామా అనేక ప్రశ్నలు వేసి వారి పరిస్థితిని అభివృద్ధి చేయడానికి కొన్ని సలహాలు చెప్పారని కూడా ఆయన చెప్పారు

మహారాజకుమార్ సోమవారంనాడు ఇక్కడినుండి బయలుదేరి కలకత్తా మీదుగా గాంగ్టక్ వెళతారు

పాకిస్తాన్‌లో పత్రికా రచయితల సమ్మె

నిర్బంధాలపట్ల నిరసన

రావల్పిండి, ఆగస్టు 10 (పి టి ఐ)

పత్రికలపై నిర్బంధాలకు నిరసనగా నేడు రావల్పిండిలో జర్నలిస్టులు ఒక గంటపేపు సమ్మె చేసినవిషయం పాకిస్తాన్ ప్రభుత్వ పరిశీలనలో వున్నదని వార్తలు వచ్చాయి.

ప్రభుత్వంవారు జర్నలిస్టులకు లైసెన్సులిస్తారనీ, పత్రికలపై ప్రభుత్వంవారు అధికారాలు పొందాలనుకుంటున్నారనీ వార్తలు వచ్చాయి ఈ వార్తలను అధికారిజ్ఞాపకండించలేదు

ఈ ఉదయం అసెంబ్లీ సమావేశమయినప్పుడు ఫెడరల్ భాషీగా ఉన్నది చౌధురి ఫజలుల్ హక్ ఈ విషయాన్ని స్పీకరు శ్రీ మహమ్మద్ అలీజల్ రాఛీద్వపై తీసుకువచ్చి, పత్రికా విలేఖరులు తిరిగి పనిచేసేలా సభవారియిదా చెయ్యాలని సూచించారు.

కాని శ్రీ ఛీమా ఈ సూచనను తిరస్కరించారు.

నాయుడుపేట సమితి అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానం గెలుపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

గూడూరు, ఆగస్టు 10

నాయుడుపేట పంచాయితీ సమితి ప్రత్యేక సమావేశంలో, సమితిఅధ్యక్షుడు శ్రీ పి సు బహ్మణ్య నాయుడుపై నిన్న అవిశ్వాసతీర్మానం ఆమోదించారు

మొత్తం 46 మంది సభ్యులలో 81 మంది తీర్మానానికి అనుకూలంగావోటు చేశారు.

క్రెమ్లిన్ పురావస్తు ప్రదర్శనశాల

క్రెమ్లిన్ భవనం ప్రక్కనే ప్రభుత్వ చారిత్రక వస్తు ప్రదర్శనశాల వుంది ఈ రెండు భవనాలూ ప్రక్కప్రక్కనే వుండడ ఒక విలక్షణత అతి ప్రాచీనమైన రష్యా పౌరాణిక చరిత్రకు ఆటపట్టైన దివాణగారమే యీ వస్తు ప్రదర్శనశాల. ప్రజల ప్రతిభా విశేషాలను వారి స్వాతంత్ర్య సమరాన్నీ చాటేకళాఖండాలను యీ రోజువరకూ భద్రంగా కాపాడింది భవనం

ఈ చారిత్రక వస్తు ప్రదర్శనశాలకి 80 సంవత్సరాల చరిత్రవుంది అనాటి భవనాన్ని నెలకొల్పడమనేది అంత సులభమైన పనికాదే పోయింది. అత్యుత్సుకతమైన పనికాదే కాని చేజట్లాల తిరిగిస్టు ప్రభుత్వానికి సమీపిలా గిట్టేదికాదు అలాగే- యీ వస్తుప్రదర్శనశాలని నెలకొల్పేవిషయంకూడా ప్రభుత్వం సమ్మతం ఉత్సాహంకనపరచలేదు ఐనా 1872 ఫిబ్రవరి 14 న జారిస్టు ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకొని సంతకం చేసింది. వాస్తుశిల్పి ఎం ఇ నెర్‌ఫుడ్ ఇంజనీరు ఎ.ఎ నెమ్మోనోవ్‌లు తయారుచేసిన నమూనా ప్రకారం 1875 నవంబర్ నెలలో యీ వస్తుప్రదర్శనశాలకు పునాదులు వేశారు. ఈ భవన నిర్మాణానికి బహుస్వల్పధనం మాత్రమే కేటాయించబడింది. అందువల్ల వివిధ రాష్ట్రాలలో చందాలను ప్రోగుచేయవలసి వచ్చింది.

ఈ భవన నిర్మాణం పని పూర్తికావడానికి ఏడును పూండ్లును పట్టివేసాని వస్తుప్రదర్శనశాల ప్రారంభోత్సవ సరిగ్గా మూడవ అలెజాండర్ పట్టాభిషేక సమయంలో జరిగితీరాలని ప్రభుత్వాధికారులు నిర్ణయించుకోవడంవల్ల 1883 జూన్ 8వ తేదీన అంటే మొదటప్రభుత్వం తీసుకున్న నిర్ణయ తేదీకి "కేవలం" పదకొండు సంవత్సరాల అనంతరం మాత్రమే ఈ చారిత్రక వస్తుప్రదర్శనశాల ఆరంభమైంది

అనాటి రష్యాలోని అభ్యుదయ ప్రజలు వాంఛించిన వస్తుప్రదర్శనశాల యిదికాదు, ఇది కేవలం నిరంకుశ ప్రభుత్వంయొక్క ప్రతిభను చాటడానికే నిర్మాణమైంది.

ఈ వస్తుప్రదర్శనశాల ప్రజాదరణను పొందలేక పోయిందనడంలో ఆశ్చర్యమేమి లేదు. 1905 వ సంవత్సరం నాటికి 24 వేలమంది మాత్రమే యీ చారిత్రక వస్తుప్రదర్శనశాలను సందర్శించారు 1889 లో మూడు 1900లో 12 విహార యాత్రలు మాత్రమే జరిగాయి. సర్వసాధారణంగా అసలీ విహారయాత్రలలో పాల్గొన్నవారెవరయ్యా అంటే కేవలం ధనికవర్గం వారు మాత్రమే.

తర్వాత దేశంలోనూతన విప్లవ ప్రభుత్వం నెలకొన్నదని ప్రపంచానికి చాటుతూ'అరోరా'ఓడను-స్వాతంత్ర్య చిహ్నా ఫిరంగులు మార్మోగాయి. దాంతో వస్తు ఈ ప్రదర్శనశాల ఒకకొత్త జీవితాన్ని ప్రారంభించింది ఈనాడు యీ భవనం నిజంగా ఒక ధనాగారమే ఇందులో 16 శాఖలూ 8,106,000 కళాఖండాలు, 44,000 చిన్నచిన్న పురావస్తువులు వున్నాయి. కోట్లాదిగా జనం యీ వస్తుప్రదర్శన శాలను ఏటా సందర్శిస్తున్నారు.

ఈ వస్తుప్రదర్శనశాల శాఖలు లోకప్రసిద్ధిమైనవి. ఉదాహరణకి రష్యన్ వాస్తుశిల్ప ప్రతిభను చాటే అద్భుతమైన కళాఖండం పెయింట్ పేపర్స్ చర్చి ఈ చర్చిని ఏటా 50,000 జనం సందర్శిస్తారు ప్రాచీన హస్తకళల మ్యూజియాన్ని ఏటా 900,000 జనం సందర్శిస్తారు. వీటితో పాటు ఆర్మరీ చర్చిని కొలోమ్న తదితర శాఖలలోని చర్చిలనూ యింకా ఎక్కువ మంది సందర్శిస్తున్నారు.

మా దేశ చరిత్రను చాటే అనేక అమూల్యమైన కళాఖండాలు యీ వస్తుప్రదర్శనశాలలో వున్నాయి మూడు పురావస్తుశాఖలలో పదిరకాల పై చిలుకు పురావస్తువులు వున్నాయి ఏటా సైబీరియా కైమియా, ఉరల్స్, కాకసస్ ప్రాంతాలకు వెళ్ళి కొత్త కొత్త కళాఖండాలను సేకరించి వాటితో యీవస్తుప్రదర్శనశాలలోని సంపదను యినుమడింపజేస్తున్నారు. వస్తుప్రదర్శనశాలల్లోని కర్తలు 826 పురావస్తు సేకరణ యాత్రలను, 80 చరిత్రకారుల యాత్రలను ఏర్పాటు చేశారు.

వాత ప్రతులశాఖలో 22,000 వాత పత్రులు వున్నాయి ప్రధానంగా ప్రాచీన రష్యన్ వర్ణచిత్రాల సంకలనం చాలా అమూల్యమైంది అదరికి కుతూహలాన్ని కలిగించే శాఖ చర్మ ప్రదర్శన శాఖ ప్రపంచంలో కల్లా అరికంగా సంకలనం చేసిన శాఖలో బాణేముల శాఖ ఒకటి ఇందులో 10,87,000 బాణాలు వున్నాయి. కర్రతో తయారుచేసిన ఆయుధాల సంకలనం మరింత ఆకర్షణీయంగా వుంటుంది.

ఈ వస్తు ప్రదర్శనశాలలోని కళాఖండాలన్నిటినీ వర్ణించాలంటే చాలా వ్యవధి పడుతుంది ఏమైతేనేం యీనాడు యీ వస్తుప్రదర్శనశాలే ప్రజల చరిత్ర అని నొక్కి చెప్పవచ్చు. అందువల్లనే యీ మ్యూజియం అసంఖ్యాకమైన సందర్శకులను ముఖ్యంగా చరిత్రకారులను ఆకర్షిస్తోంది. గత సంవత్సరం 16 దేశాలకు చెందిన 86 విదేశ నిపుణులతో సహా 5000 కార్యకర్తలు యీ మ్యూజియంలో పరిశోధనలు చేశారు.

మాకు యీలాంటి వస్తు ప్రదర్శనశాల వున్నందుకు యీ మ్యూజియం సోవియట్ ప్రభుత్వ కాలంలో ప్రజల సరం అయినందుకు మేం ఎంతో గర్విస్తున్నాం.

వి. జి. వెర్‌ఝుభిత్‌స్కీ

దక్షిణ కొరియాకు విమానాల ద్వారా బంగీల బట్వాడా

న్యూఢిల్లీ, ఆగస్టు 11

భారతదేశం నుంచి దక్షిణ కొరియాకు బంగీలు విమానాల ద్వారా బట్వాడా చేయటం 1963 ఆగస్టు 15 నుంచిప్రారంభించబడుతుంది హాంకాంగ్ ద్వారా యినిదక్షిణ కొరియాకు బట్వాడా చేయబడుతాయి కలకత్తా బొంబాయి నగరాలలోని ఎక్స్పోర్టు కార్యాలయాలు, దక్షిణ కొరియాకు బంగీలను విమానాల ద్వారా సరఫరాచేసే ఎక్స్పోర్టు కార్యాలయాలుగా పని చేస్తాయి. ఈ బంగీలను దేశంలో వివిధ హోటళ్లలో విమానాల ద్వారా సంపటం జరుగుతుంది. దక్షిణ కొరియాకు జస్ట్ మ్యారీడ్ బంగీలు విమానాల ద్వారా బట్వాడా చేయబడవు.

మదరాసు, ఆగస్టు 11

రాష్ట్రంలోని పాఠశాలలలో ఉపయోగించదగు పాఠ్య గ్రంథాలను ఎన్నిక తీసుకొనేందుకు మదరాసు ప్రభుత్వం ఒక పాఠ్య సంఘాన్ని నియమించింది.

మాస్కో ఒడంబడికపట్ల పశ్చిమ జర్మనీ వైఖరి

సమంజసంకాదని టాస్ వార్తా సంస్థ విమర్శ

మాస్కో, ఆగస్టు 11

అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపై సంతకాలు చేయడానికి పశ్చిమ జర్మనీ సంకోచించడం ప్రాచ్యపశ్చిమ రాజ్యాల మధ్య ఉద్రిక్తతను ఎక్కువ చేయగలవని టాస్ వార్తా సంస్థ నేడు విమర్శించింది.

పశ్చిమోత్తర భారతంలో ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హిమాచలప్రదేశ్ ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాలనూ ద్విపక్ష ప్రాంతంలో మహారాష్ట్ర గుజరాత్, మధ్యప్రదేశ్, మైసూరు ఉత్తర భాగము చేర్చబడినాయి.

జూలై 17 వ తేదీన ప్రారంభమై దేశమంతటా సామాన్యమైన వర్షాలు పడ్డాయి పూర్వోత్తర భారతదేశంలో వర్షాలు విరివిగాపడటంవలన అస్సాములో నదులకు వరదలుకూడా వచ్చాయి కొంచెంవ్యవధి తరువాత జూలై నెలాఖారీ ఎక్కువ వర్షాలు కురవడం వలన అస్సాంలో తిరిగి వరదలు విజృంభించాయి.

జూలై నెలలో కొంకణ్ ప్రాంతంలోను గుజరాతులోను భారీ వర్షాలుపడి తీవ్ర నష్టాలు కలగడమే కాక ప్రాణనష్టం కూడా సంభవించినట్లు తెలుస్తున్నది జూలై 11 నుండి 25 వరకు అస్సాం ప్రాంతం మినహా దేశమంతటా స్వల్పంగా వర్షాలు పడ్డాయి.

అద్దిస్ అబాబాలో ఆసియా సమాఖ్య ప్రధాన కార్యాలయం

విదేశాంగ మంత్రుల సమావేశం నిర్ణయం

సెనెగల్, ఆగస్టు 10 (పి పి.)

ఆఫ్రికా సమాఖ్యకు అద్దిస్-అబాబాను శాశ్వత ప్రధాన కార్యస్థానంగా ఆఫ్రికా దేశాలవిదేశాంగమంత్రులు ఎన్నుకున్నారు.

సెనెగల్ విదేశాంగ శాఖ కార్యాలయంలో జరిగిన చర్చలలో డాక్టర్, థియోపోల్ విల్ ప్రతిపాదనలు కూడా వచ్చాయి సుదీర్ఘ చర్చల అనంతరం ఆఫ్రికా విదేశాంగ మంత్రులు ఇథియోపియా రాజధానికే ప్రధాన కార్యస్థానంగా ఎన్నుకొన్నారు.

గినికి చెందినదయెలో తెల్లిని సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

శ్రీ తెల్లి ఐక్యరాజ్య సమితిలోకూడా ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్నారు.

గత మే మాసంలో జరిగిన ఆఫ్రికా దేశాల శిఖరాగ్ర సభఅద్దిస్ అబాబాలోనే జరిగింది. ఆఫ్రికా సమైక్యత సాధించడానికి ఈ సభ తీర్మానించింది.

సమాఖ్య ప్రధాన కార్యస్థానంగా అద్దిస్-అబాబా ఎన్నికను ప్రధానకార్యదర్శిగా శ్రీ తెల్లి ఎన్నికను ఆఫ్రికా రాజ్యాధినేతలు వచ్చే శిఖరాగ్ర సమావేశంలో ఆమోదించవలసిఉంటుంది.

ఈపాటి శిఖరాగ్ర సమావేశం ట్యూనిస్‌లో జరగాలన్న ప్రతిపాదనను విదేశాంగ మంత్రులు అంగీకరించారు ఈ సమావేశం బహుశా వచ్చే మే మాసంలో జరగవచ్చు

ఫిబ్రవరిలో విదేశాంగ మంత్రుల సమావేశం మళ్ళీ ఒకసారి జరుగుతుంది ఈ సమావేశం ఎక్కడ జరిగేది ఇంకా నిర్ణయం కాలేదు.

చందాలు వసూలు చేయగల స్కూళ్లలో పైతరగతుల ఏర్పాటు

హైదరాబాదు, ఆగస్టు 11 (ఎ ఎన్.ఎస్.)

జిల్లాలోని పాఠశాలలలో పైతరగతులను ప్రారంభించడంలో అయ్యే ఖర్చుకు కావలసిన చందాలను ప్రోగుచేయగల విద్యా సంస్థలకు పైతరగతులను ప్రారంభించడానికి అనుమతి నిచ్చింది

బాలికల పాఠశాలలకు ఉర్దూబోధన భాషగాకల పాఠశాలలకు రు 600/లూ పది, వదకొండు తరగతులకు రు 600/లూ ఏడు, ఎనిమిది తరగతులకు రు 1000/లు పేకరించాలని పరిషత్తు నిర్ణయించింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఈ పద్దు క్రింద ఏమీ కేటాయింపు చేయకపోవడంవలన పాఠశాలయాజమాన్యాలు ఈ ఖర్చును భర్తీచేసుకోవడానికి ఈ పద్ధతి అవలంబించినట్లు తెలుస్తున్నది.

ఇజ్రాయిల్‌ను ఎదుర్కొనడానికి ఈజిప్టు సన్నద్ధత

యెమన్ పోరాటం నుండి తిరిగి వచ్చిన సైనికుల సభలో నాసర్ ప్రసంగం

కైరో ఆగస్టు 11 రాయిటర్

పాలస్తీనా అనుభవిస్తున్న అవమానకరపరిస్థితిని తొలగించడానికి ఇజ్రాయిల్‌ను సమరించే వారిని ఎదుర్కొనడానికి ఈజిప్టు సాయుధ దళాలు సన్నద్ధమవుతున్నాయని ప్రెసిడెంట్ నాసర్ నేడక్కడ ప్రకటించారు.

యెమన్‌లో పోరాడి స్వదేశానికి తిరిగివచ్చిన 1500మంది ఈజిప్టు సైనికుల గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ వ్యాయమేర్పడేదరకు అందరికీ సమానమైన హక్కులు లభించేవరకు సామ్రాజ్యవాదం పూర్తిగా తుడుచుకొని పోయేవరకు ఐక్యఆరబ్ రిపబ్లిక్ సంపూర్ణ నిరాయుధీకరణ చేయబోదని శ్రీ నాసర్ ప్రకటించారు.

సిరియా బాత్ పార్టీపై నాసర్ విమర్శ

సిరియాలో బాత్ సోషలిస్టు పార్టీ సిరియా ప్రజలపైన దౌర్జన్య పూర్వకమైన పరిపాలన సాగిస్తున్నదని దెబుతూ సైనికులను ఉద్దేశించి "అరబ్ ప్రజలు ఏ దేశానికి చెందిన వారైనా సరే వారందరిని రక్షించవలసింది మీరే" అని ఈ జిప్టు ప్రెసిడెంట్ నాసర్ అన్నారు.

5 వేల మంది ఖైదీల విడుదల

ఈ జిప్టు విప్లవదినోత్సవ సందర్భంగా ప్రభుత్వం 5వేల మంది కైదీలను విడుదల చేసింది. 1952 సంవత్సరం జూలై 23 న ఈజిప్టులో విప్లవం వచ్చింది.

రానున్న రెండు నెలల్లో వర్షాలు స్వల్పంగా ఉండే సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 10 (పి టి ఐ)

ఇండియా పశ్చిమోత్తర భాగంలోను ద్వీపకల్ప ప్రాంతంలోను ఆగస్టు సెప్టెంబరి మాసములలో వర్షపాతము సామాన్యంగా వుంటుందని వాతావరణ పరిశోధనాశాఖ ప్రకటించింది

పశ్చిమోత్తర భారతంలో ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హిమాచలప్రదేశ్ ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాలనూ ద్వీపకల్ప ప్రాంతంలో మహారాష్ట్ర గుజరాత్, మధ్యప్రదేశ్, మైసూరు ఉత్తర భాగము చేర్చబడినాయి.

భువనగిరి బ్లాకు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కై అభ్యర్థన

నల్లగొండ ఆగస్టు 10 (ఎ ఎన్.ఎస్)

వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి సాధించడానికి తీవ్ర కృషి జరపాలని వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి గురువారంనాడు భువనగిరి నందాయతిసమితి అధ్యక్షుల సమావేశంలో ఉద్బోధించారు, పంచాయతీరాజ్ విజయవంతం కావడానికి ప్రజల సహకారం అత్యావశ్యకమని ఆయన పేర్కొన్నారు

శ్రీ టి వెంకట పాపిరెడ్డి మంత్రికి స్వాగతం చెబుతూ భువనగిరి బ్లాకు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయాలని విజ్ఞప్తి చేసారు.

అస్సాం పరిశీలక బృందం జిల్లా పరిషత్ ఆఫీసుకు రాక

హైదరాబాదు, ఆగస్టు11 (ఎ ఎన్ ఎస్)

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ పనిచేసే విధానాన్ని పరిశీలించే నిమిత్తం అస్సామ్‌నుండి ఒక పరిశీలక బృందం హైదరాబాదు జిల్లా పరిషత్తు కార్యాలయం సందర్శించింది

పరిషత్తు చైర్మన్ శ్రీ భోజ్ రెడ్డి జిల్లా కలెక్టరు శ్రీ పి పి. రెడ్డి ఈ బృందానికి స్వాగతం చెప్పారు.

పంచాయతి సమితి అధ్యక్షుల విధులను, గ్రామ జననాలలో వారి ఆవశ్యకతలపై పరిషత్తుసభ్యులు జరిపిన చర్చలకు వీరు హాజరైనారు. రేపు ఈ పరిశీలక బృందం ఇబ్రహీంపట్నం పంచాయతి సమితిని సందర్శిస్తారు.

బియ్యం, తేయాకు పెట్టెలలో మరుగుపరచి చైనీస్ ప్రచార సాహిత్యం రష్యాకు చేరవేత

మాస్కో, ఆగస్టు 11 (ఎ.పి)

సోవియట్ వ్యతిరేక ప్రచారసాహిత్యాన్ని చైనీస్ కమ్యూనిస్టులు బియ్యం, తేయాకు పెట్టెల అడుగున నిర్మించిన రహస్యపు అరలలోదాచి తమ దేశంలోకి కొనివస్తున్నట్లు రష్యన్ కస్టమ్స్ అధికారులు వెల్లడించారు.

సోవియట్ వారపత్రిక "నెడెల్యా" జరిపిన ఇంటర్వ్యూలో మాస్కో కస్టమ్స్ కార్యాలయం ఉపప్రధానాధికారి పై విషయాన్ని వెల్లడించారు గత వారంలో కస్టమ్స్ సిబ్బంది చైనీస్ అక్రమంగా రవాణా చేస్తున్న 50 కరపత్రాలను పట్టుకొన్నట్టు ఆయన పేర్కొన్నారు.

సోవియట్ సంస్థలలో జరిపే వ్యాపారం నిమిత్తం తేయాకు పెట్టెల అడుగున రహస్యపు అరలలో ఈ ప్రచారక కరపత్రాలు గుప్తంగా ఉంచినట్టు ఆయన వివరించారు

ఒకానొక అమెరికన్ కోటీశ్వరుని సామానులు 650 పుల్ పాయింట్ పొంటెన్ పెన్‌లు 100 గ్రామఫోను రికార్డులు 80 మత గ్రంథాలు పట్టుబడినట్టు ఆయన పేర్కొన్నారు.

లెనిన్ గ్రాడ్ మ్యూజియంనుండి అపహరించిన కేథరిన్ మహారాణి స్వర పాత్ర ఒక పశ్చిమ దేశీయుని వద్ద పట్టుబడినట్లు ఆ అధికారి పేర్కొన్నారు. ఆ యాత్రికుని మిత్రుడు ఆ పాత్రపైకెదలకుండా చాలాసేపు కూర్చొని ఉండటం అధికారులకు అనుమానం కలిగించగా, వారు తనిఖీ చేసారు. బంగారం పాత్ర అని తెలియకుండా దానికేదో రంగుపూసి ఉన్నదట

పశ్చిమ దేశాలవారు, రష్యన్లుకూడా రూబుళ్ళను విదేశాలకు చేరవేయడానికి తరుచుగా యత్నిస్తుంటారు విదేశ గూఢచారులకు రష్యన్ కరెన్సీ ఎంతో అవసరం కావడమే ఈ అక్రమరవాణాకు కారణమని! ఆయన వివరించారు.

ఇక్కడ ప్రదర్శనముకోసమై ఎగుమతి సుంకాలు లేకుండానే కొనివచ్చిన వస్తువులను రష్యన్లకు పశ్చిమరాజ్యాల దౌత్యోద్యోగులకు అక్రమంగా అమ్ముకొని పోతుంటారు.

మలేసియా స్థాపనకు సారవాక్ కార్మిక సంఘాల వ్యతిరేకత

న్యూయార్క్, ఆగస్టు 11(రాయిటర్)

మలేసియా సమాఖ్య స్థాపనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ సారవాక్ ప్రాంతానికి చెందిన 80 కార్మిక సంఘాలు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు సంయుక్తంగా టెలిగ్రామ్ పంపాయి.

మలేసియా సమస్యపై నిర్ణయానికి ప్రజాస్వామిక పద్ధతులలో ప్లెబిసైట్ జరగాలని వారు సూచించారు.

ఇటీవల సారవాక్‌లో జరిగిన జనరల్ ఎన్నికలలో ప్రజలు మలేసియాసమాఖ్య ప్రతిపాదనను అంగీకరిస్తున్నట్టుగా తేలలేదని ఆ టెలిగ్రామ్‌లో వారు తెలిపారు.

మలయా, సింగపూర్ ప్రతిపక్షాల అభ్యర్థన

కౌలాలంపూర్:..మలేసియా సమాఖ్య స్థాపన సమస్యపై సింగపూర్, బ్రిటిష్ బోర్నియోలలోమలేసియాజనాభాలో సమగ్రమైన జనవాక్య సేకరణ జరగాలని మలయా సింగపూర్‌లలో ప్రతిపక్షాలు అభ్యర్థించాయి.

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ మలయా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్‌కు ఇండోనేసియా ఫిలిప్పైన్సులకు అధ్యక్షులకు పంపిన టెలిగ్రామ్‌లలో పోషిస్తున్న పక్షాలవారు పై విధంగా అభ్యర్థించారు.

రేపటి 31వ తేదీన మలేసియా స్థాపనకు ప్రభుత్వ దృఢసంకల్పం

నిర్ణీత కార్యక్రమానుసారం ఈ నెల 31వ తేదీనే మలేసియా సమాఖ్య స్థాపనకు మలయా ప్రధానమంత్రి కొనసాగిస్తుందని తన్కు అబ్దుల్ రహమాన్ నేడిక్కడ ప్రకటించారు.

అద్దిస్ అబాబాలో ఆసియా సమాఖ్య ప్రధాన కార్యాలయం

విదేశాంగ మంత్రుల సమావేశం నిర్ణయం

సెనెగల్, ఆగస్టు 10 (పి పి.)

ఆఫ్రికా సమాఖ్యకు అద్దిస్-అబాబాను శాశ్వత ప్రధాన కార్యస్థానంగా ఆఫ్రికా దేశాలవిదేశాంగమంత్రులు ఎన్నుకున్నారు.

సెనెగల్ విదేశాంగ శాఖ కార్యాలయంలో జరిగిన చర్చలలో డాక్టర్, థియోపోల్ విల్ ప్రతిపాదనలు కూడా వచ్చాయి సుదీర్ఘ చర్చల అనంతరం ఆఫ్రికా విదేశాంగ మంత్రులు ఇథియోపియా రాజధానికే ప్రధాన కార్యస్థానంగా ఎన్నుకొన్నారు.

గినికి చెందినదయెలో తెల్లిని సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

శ్రీ తెల్లి ఐక్యరాజ్య సమితిలోకూడా ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్నారు.

గత మే మాసంలో జరిగిన ఆఫ్రికా దేశాల శిఖరాగ్ర సభఅద్దిస్ అబాబాలోనే జరిగింది. ఆఫ్రికా సమైక్యత సాధించడానికి ఈ సభ తీర్మానించింది.

సమాఖ్య ప్రధాన కార్యస్థానంగా అద్దిస్-అబాబా ఎన్నికను ప్రధానకార్యదర్శిగా శ్రీ తెల్లి ఎన్నికను ఆఫ్రికా రాజ్యాధినేతలు వచ్చే శిఖరాగ్ర సమావేశంలో ఆమోదించవలసిఉంటుంది.

ఈపాటి శిఖరాగ్ర సమావేశం ట్యూనిస్‌లో జరగాలన్న ప్రతిపాదనను విదేశాంగ మంత్రులు అంగీకరించారు ఈ సమావేశం బహుశా వచ్చే మే మాసంలో జరగవచ్చు

ఫిబ్రవరిలో విదేశాంగ మంత్రుల సమావేశం మళ్ళీ ఒకసారి జరు

భారత సేనల సంఖ్యాబలాన్ని, సామర్థ్య స్థాయిని పెంచాలి

జనసంఘం అధ్యక్షుడు ఆచార్య దేవప్రసాద్ ఘోష్ ఉద్బోధ

న్యూఢిల్లీ ఆగస్టు 11

చైనా పాకిస్తాన్‌లు సంయుక్తంగా చేస్తున్న దండయాత్ర సన్నాహాలను ఎదుర్కొనడానికి మన సాయుధ సేనల సంఖ్యాబలాన్ని సామర్థ్య స్థాయిని ఇతోధికంగా పెంచడం అత్యంత అవసరమని భారతీయ జనసంఘం అధ్యక్షుడు ఆచార్య దేవ ప్రసాద్ ఘోష్ నేడు ఇక్కడ ఉద్బోధించాడు.

జనసంఘం జనరల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా ఉద్బోధించారు.

జనసంఘం జనరల్ కౌన్సిల్ సమావేశాలు నేడు ఇక్కడ ప్రారంభమైనాయి.

తటస్థవిధానాన్ని గురించి, సిద్ధాంత ప్రబోధాలు చేస్తూ, తర్జనభర్జనలు జరుపుతూ కాలహరణంచేసే లాభం లేదనీ, దేశరక్షణకు అగ్రప్రాధాన్యం ఇవ్వడం అవసరమనీ శ్రీ ఘోష్ అన్నారు.

కాను స్వయంగా ఉత్పత్తి చేసుకోలేని ఆయుధ సామగ్రిని ఇండియా మిత్ర దేశాల వద్ద కొన్నింటికోవాలని కూడా ఆయన అన్నారు. మిత్రదేశాల నుండి ఆయుధ సామగ్రిని కొన్నింటికోడానికి సంకోచించరాదని శ్రీ ఘోష్ అన్నారు.

ఇంతేకాకుండా సరిహద్దులలో వాస్తవికీ తీవ్రతరమవుతున్న చైనా సేనల కేంద్రీకరణ దృష్ట్యాను, నింకియాంగ్ టిబెట్ ప్రాంతాలలో చైనా విమాన స్థావరాలు ఏర్పాటు చేసినట్టు వస్తున్న వార్తల దృష్ట్యాను, భారత వైమానిక బలాన్ని ఇతోధికంగా పటిష్ఠం చేయడం అవసరమని కూడా శ్రీ ఘోష్ ఉద్ఘాటించారు.

నెహ్రూ ప్రభుత్వం విధానాలను శ్రీ ఘోష్ తీవ్రంగా విమర్శించారు. నెహ్రూ ప్రభుత్వం సందిగ్ధమైన అస్పష్టమైన విధానాన్ని అనుసరిస్తూ వున్నదనీ చైనా విస్తరమాదం పట్ల స్పష్టమైన విధానాన్ని అవలంబించడం అవసరమని ఆయన అన్నారు.

విద్యార్థులకు యన్. సి. సి శిక్షణ కార్యక్రమం

రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరుగుతున్నట్టు అధికారి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 11 (ఎ.ఎన్.ఎస్.)

ఆంధ్రప్రదేశ్‌లో గత జూలై నుండి అమలులోకి వచ్చిన నిర్బంధ ఎన్.సి.సి. పథకానికి కళాశాల మంచి మంచి ప్రోత్సాహం లభించింది.

ఆంధ్రా వర్కిల్ ఎన్.సి.సి. డైరెక్టర్ ఎయిర్ కమొడోర్ శ్రీ సి. సత్యనారాయణ ఎ.ఎన్.ఎన్. విశేఖరితో మాట్లాడుతూ ఎన్.సి.సి. లో తమ శిక్షణ అదికారుల కొరతను నెర్పుబాటు చేయడానికై రాష్ట్ర వ్యాప్తంగా 350 మందికి ఎన్. సి. సి కేడెట్ ఆఫీసర్లుగా శిక్షణయిచ్చి వారిని కేడెట్ అండర్ ఆఫీసర్ల గాను, సార్జెంట్లు గాను చేర్చుకోవటం జరిగిందన్నారు.

కేడెట్ ఆఫీసర్లుగా శిక్షణ పొందిన వారి విషయంలో ఉస్మానియా యూనివర్సిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి ఈ సందర్భంలో తీసుకొన్న శ్రద్ధా పక్షులకు చేసిన సహాయాన్ని ఆయన ప్రస్తావించారు. అన్ని కళాశాలలోను అని పనిచేసే కాలంలో కాలానికి 4 గంటలు ఎన్. సి. సి. పెరేడ్ల నిమిత్తం కేటాయించటం జరుగుతుందని ఈ పెరేడ్లు ఆయా కళాశాల ఆవరణ లందే జరుగుతాయని ఎయిర్ కమొడోర్ శ్రీ సత్యనారాయణ తెలియచేసారు. పెరేడ్లకు హాజరయ్యే కళాశాల విద్యార్థులకు యూనిఫారం, దుస్తులను యివ్వటం జరుగుతుందన్నారు.

రక్షణనిధిలో అధిక భాగం సైనిక సామగ్రి కొనుగోలుకు వినియోగం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పి.టి.ఐ.)

జాతీయ రక్షణనిధిలో అధికభాగాన్ని రక్షణ పరికరాల కొనుబడికి వినియోగిస్తారు.

27 కోట్ల 27 లక్షల రూపాయలు రక్షణ పరికరాల కొనుబడికై వినియోగించడానికి జాతీయ రక్షణనిధి సమితి నిర్ణయించినట్టు ప్రధాని సచివాలయం జారీచేసిన ప్రకటన తెలుపుతున్నది.

రక్షణ సామగ్రి కొనుబడికై మొత్తం 28 కోట్ల రూపాయలు వ్యయపరచడానికి రక్షణనిధి సమితి నిర్ణయించింది.

సైనికుల కుటుంబాల సంక్షేమానికి 30లక్షలు

జాతీయరక్షణ నిధిలో మరో భారీ మొత్తం 30లక్షలరూపాయలను సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం వినియోగిస్తారు వారికి ఈ సహాయం కేంద్ర పౌరసమితి ద్వారా అందజేయడం జరుగుతుంది.

వికలాంగులకు రక్షణనిధి వినియోగం

చైనా దాడి సందర్భంలో అమరులు కానివారు అంగవైకల్యం లభించకుండా పోయినవారు వికలాంగులు మొదలైన వారికి సహాయం చేయడానికి కూడా జాతీయ రక్షణ నిధి వినియోగించడానికి అనుమతించారు.

భారత యుద్ధ ఖైదీలకు ఆహారం బట్టలు సంపడానికి తిరిగి స్వదేశానికి వస్తున్న వారికి బహుమతులు పంపడానికి పాయధరళాల సభ్యుల కుటుంబాలకు అత్యవసర సహాయ సౌకర్యాలు అందజేయడానికి, నిధి సేకరణకోసం అత్యవసరంగా కావలసిన వ్యయంకోసం కూడా ఈ నిధిని ఉపయోగిస్తారు.

దేశమంతటా గల విద్యాసంస్థలలో వెయ్యివరకు సైఫిల్ రేంజీలను ఏర్పాటు చెయ్యడానికి, అగ్రశ్రేణి ప్రాంతాలలో సైనికులముందు విన్నోదప్రదర్శన లేర్పాటు చేయడానికికూడా ఈ నిధిని వినియోగిస్తారు.

నిధిసేకరణకోసం ఇంత వరకు దేశమంతటా ఎంత మొత్తం ఖర్చుఅయినదో ఇంకా లెక్కతేలలేదు.

బంగారం వినియోగం సిఫార్సు చేయడానికి కమిటీ

జాతీయ రక్షణ నిధికి అందజేయబడిన బంగారం వినియోగం గురించి సిఫార్సులు చేయడానికి గ్వాలియర్ మహారాణి విజయారాజే సింధియా అధ్యక్షతన ఒక కమిటీని నియమించారు.

ఆభరణాలను విదేశాలకు విక్రయించడమో లేక ఇక్కడ పర్యటకార్థంవచ్చే టూరిస్టులకు విదేశమారక ద్రవ్యాన్నికి చెక్కులపైనవిక్రయించడమో చేయాలని ఈ కమిటీ సూచించింది.

మ్యూజియంలలో పెట్టడానికి యోగ్యమైనటువంటి ఆభరణాలను మ్యూజియములకు విక్రయించే ఏర్పాటు కూడా చేస్తున్నారు.

తక్కిన ఆభరణాలను కరిగించిన తరువాత అంతర్జాతీయ ధర కెక్కించి ప్రభుత్వం ఆ బంగారాన్నికొని డబ్బును జాతీయరక్షణనిధి ఖాతాపేర జమకడుతుంది.

కాంగ్రెస్ సేవాదళ యాత్రా బృందం అంబాలా చేరిక

అంబాలా, ఆగస్టు 11 (పి.టి.ఐ)

కాంగ్రెస్ సిద్ధాంతాలు ప్రచారం చేయడానికి ఢిల్లీనుండి నిన్న సైకిళ్ళపై బయల్దేరిన 11మంది కాంగ్రెస్ సేవాదళ వాలంటీర్లు నేడు సాయంత్రం అంబాలా చేరుకున్నారు.

కాంగ్రెస్ సేవాదళ 40వ వార్షికోత్సవ స్మారకంగా వెలిగించిన దివిటీని వారు చేత ధరించారు.

స్థానిక కాంగ్రెస్‌కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్‌లో వారి గౌరవార్థం స్వాగత సభ ఏర్పాటు చేశారు.

సేవాదళ్ యాత్రాబృందానికి నాయకుడు, ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన శ్రీ నారాయణ్ సభికుల నుద్దేశించి మాట్లాడుతూ ఆరువేల మైళ్ళు పర్యటన సభికప్రజలతో పన్నిహిత సంబంధాలేర్పాటు చేసుకొని ప్రధాని నెహ్రూ విధానాలవల్ల వారిలో కలిగిన అపార్థాలను తొలగించగలమన్నారు.

తమ పర్యటన పూర్తిలో వచ్చే డిసెంబరు 26న జరిగే కాంగ్రెస్ మహాసభ ప్రారంభంవాటికి పూర్తి కాగలదని ఆయన తెలిపారు.

సేవాదళ్ యాత్రికులు రేపు ఉదయం ఇక్కడి నుండి చండీగఢ్‌కు బయల్దేరి వెడుతారు.

అంగోలా జాతీయోద్యమానికి సంపూర్ణ సహకారం

ఆఫ్రికా విదేశాంగ మంత్రుల సమావేశ నిర్ణయం

డాకర్ (సెనెగల్) ఆగస్టు 11 (ఎ.పి.)

శ్రీ హోల్డెన్ రాబర్ట్ నాయకత్వంలో సాగుతున్న అంగోలా జాతీయోద్యమాన్ని ఆమోదించిన అనంతరం ఆఫ్రికా దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం నేటి ఉదయం ఇక్కడ సమాప్తమైంది.

అంగోలాలో పోర్చుగీస్ పాలనను తుదముట్టించడానికి శ్రీ రాబర్టు ఉద్యమాన్ని నైతికంగాను, వస్తు సహాయం ద్వారా బలపరచడంతోపాటు. ఆయన స్థాపించిన ప్రవాస ప్రభుత్వాన్నిగుర్తించవలసినదిగా ఆఫ్రికారాజ్యాలకు ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

పోర్చుగీస్ గినీ ప్రాంతంలో తిరుగుబాటువరం ఉద్యమాన్ని ఆమోదించే విషయం వచ్చే సమావేశానికి వాయిదా వేసారు. విదేశాంగ మంత్రుల సమావేశం ఈ సారి 1964 ఫిబ్రవరిలో ట్యూనిస్‌లో జరుగుతుంది.

సెనెగల్, గినీ బలపరుస్తున్న ప్రత్యర్థి వర్గాలలో ఎవరి ఉద్యమాన్ని ఆమోదించాలన్న సమస్యనువిదేశాంగ మంత్రులు ఈ చర్యద్వారా వాయిదా వేసారు, అంతేకాకుండా. పోర్చుగల్ ప్రధాని సాలజార్ రేపు లిస్బన్‌లో వెల్లడించనున్న వలసల సంస్కరణ పథకానికి పరోక్షంగా అనుకూలవాతావరణంకల్పించినటులయింది

ఆఫ్రికా సమైక్యతాసాధనసంస్థ నాయకత్వం

పోర్చుగీస్ గినీసమస్యకాకుండా మరికొన్ని విషయాలుకూడా విదేశాంగ మంత్రులు వచ్చే సమావేశానికి, లేదా ఆ మీరు జరిగే ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశానికి వాయిదా వేశారు.

ఇట్లు వాయిదా వేసిన సమస్యలలో ఆఫ్రికా సమైక్యతా సాధన సంస్థబడ్జెట్, సంస్థ సెక్రటరి జనరల్ పదవికి ఎవరిని నియమించాలి అనే అంశాలు ఉన్నాయి ఆఫ్రికా శిఖరాగ్ర మహాసభ ఈ పారి ట్యూనిస్‌లో 1964 మే నెలలో జరుగుతుంది.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపట్ల హర్షప్రకటన

అమెరికా, బ్రిటన్, రష్యాలమధ్య కుదిరిన అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందాన్ని విదేశాంగ మంత్రుల సమావేశం ఆమోదించింది

సోవియట్ నాయకుడు కుర్చనొ సెయినోవ్

వృద్ధుడు మరణశయ్య మీదఉన్నాడు. ఆయన కుమారుడ్ని దగ్గరకు పిలుచుకొని "అబ్బాయీ అదిగో అక్కడవున్న అతంబురాను చూడు. మన కుటుంబానికి వారసత్వంగా వస్తున్న అమూల్యమైన సంపద అది. మన ప్రజల కష్ట సుఖాలను వర్ణిస్తూ మహా పురుషుడు లెనిన్ మనకు చూపించిన నవజీవనపథాన్ని అభివర్ణిస్తూ, నేను పాడిన పాటలన్నిటికీ శ్రుతి కలిపినా జన్మను సార్థకంచేసినదీ అదే. ఆ తంబురాను విడిచిపెట్టకు నాయనా. మన బదక్షాన్ జీవితం దానిమీద ఏతీగెను మీటినా కమ్మగా పలుకుతుంది నాయనా" అని కళ్ళు మూసారు.

నవరుత్‌పో కుర్చనొసెయినోవ్ ఆ తంబురాను మీటుకొంటూ పామీర్ ప్రాంతాలన్నీ తిరిగి చూచారు. తన అమర రాగ ధ్వనులతో ప్రతి చోటా ప్రతి హృదయాన్ని పల్లవింపచేసారు. వాళ్ళాన్ సైబీరియా వంటి తోటలు, గ్రామాలకు గ్రామాలే ఆయన పాటలతో పరవళ్ళు తొక్కాయి. పల్లగలు పలు విరియ జూసాయి. సుందర పార్వతీయుల శ్రమ జీవనమ ప్రస్తుతించిన ఆ స్వరకారుడు, కవి, గాయకుడు ప్రజలకు ఆత్మీయులైనారు. ఇరవై ఐదు సంవత్సరాల క్రిందట కుర్చనొ సెయినోవ్, దుడికి మండల సంగీత నాటక శాలకు మహాగాయకుడైనారు. పదిహేనేళ్ల బట్టి ఆయనే ఆ నాటక శాలకు సంగీత దర్శకుడుగా ఉంటున్నారు.

ఈ గాయకుడుది పేరు నివసించారు ఆ ప్రాంతాలలో పామీర్లలో మచ్చుకై నా కనిపించరు పామీర్ ప్రార్వతీయులలో ఆయన నృత్య సంగీతాలకు విస్తృత ఖ్యాతి ఉన్నది తజిక్ ఉజ్బెక్ కిర్గిస్ జానపద జాతీయ సంగీత రీతులకు అస్వరకారుడు ఒక దక్కని సమన్వయాన్ని కల్పించారు. ఆయన జానపద గీతాలను పోగుచేసి ఒక పెన్నిధిగా సమకూర్చి పెట్టారు.

ఖొరోగ్‌లోని ఈ స్వరకారునిగృహం, సంగీతాభిమానులకు మక్కాగా ఒక పవిత్ర క్షేత్రమైంది. ఆయనే ఒక సంగీత నిధుంటువు.

ఈ ఇంట 'దిరిక మోదక' (ప్రియ జనని), రవ్వకీ "ల్యల్యక్" (జోలపాట) సుఖ సంతోషాలను కలిగిస్తూ, అప్పుడప్పుడు వేదనా భూతులతో మనస్సును కరగిస్తూ, కమనీయంగా, కర్ణప్రియంగా వినిపిస్తుంటాయి. వందలకొలది సంవత్సరాల నాటి సంగీత రీతులు, ఆధునికరీతులు పాత కొత్తల మేళికలయికగా ఇక్కడ చెన్నొందుతున్నాయి. తజిక్ ప్రజలకు కుషాన్ సొగ్గొయిన్లకు ఈ సంగీతరీతులు ఎంతో విలువైనవి. కుర్చనొసెయినోవ్ తంబురాచేశారు, అపేక్ వాయిద్యాలతో రాగ లహరులను సృష్టించగలిగిన దక్షత.

ఆయన పాడుచేసిన పాటలలో ఇప్పటికి 1508పైనా రికార్డు అయినాయి. తజిక్ సంగీత సాహిత్యాలకు ఈ గాయకుని కృషిమేలు బంతిఅవుతున్నది. పాటలు అమరమైనవి అన్న ప్రగాఢ విశ్వాసంగల ఈ సంగీతజ్ఞుడు సంగీత సాహిత్యాలను చిరస్థాయి చెయ్యటానికి జీవిత సర్వస్వాన్ని చారపోసారు.

(నికొలాయ్ కాన్‌సాంతినోవ్)

నిర్బంధ సైనిక శిక్షణ ప్రారంభ సందర్భంగా అన్నిచోట్ల ఎన్.సి.సి.విన్యాసాలు

ఆగస్టు 14న ప్రధాని అధ్యక్షతన ఢిల్లీలో సభ

న్యూఢిల్లీ, ఆగస్టు 11

వచ్చే స్వాతంత్ర్య దినోత్సవంనాడు నిర్బంధ సైనిక శిక్షణ పథకంపై అమలుకు అంకురార్పణ జరిగే సందర్భాన్ని పురస్కరించుకొని 12 లక్షలకు పైగా గల ఎన్.సి.సి. కేడెట్లు దేశమంతటా "ప్రతజ్ఞా స్వీకార విన్యాసాలు" జరుపుతారు.

ఈ సందర్భంలో ఢిల్లీలో ఆగస్టు 14న కేంద్ర స్థాయిన జరిగే సభకు ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహిస్తారు.

దేశమంతటా ఇలాంటి ప్రతిజ్ఞాస్వీకార విన్యాసాలు రెండు వేల కేంద్రాలలో జరుగుతాయి.

ఆగస్టు 14వ తేదీన కలకత్తా, బొంబాయి నగరాలలోకి ఈ విన్యాసాలు జరుగుతాయి. అన్నిరాష్ట్రాలలోకి మదరాసీ రాష్ట్రం ఎక్కువ సంఖ్యలో ఈ "విన్యాసాలు జరుపనున్నది. మొత్తం 276 "విన్యాసాలు" ఆ రాష్ట్రంలో జరుపబోతున్నారు. వివిధ రాష్ట్రాలలో క్రిందివిధంగా ఎన్. సి. సి. విన్యాసాలు జరుగుతాయి.

ఉత్తరప్రదేశ్‌లో 250, పంజాబ్‌లో 160, పశ్చిమబెంగాల్‌లో 140, అండమాన్ దీవులలో 180, మధ్యప్రదేశ్‌లో 180, ఆంధ్రప్రదేశ్‌లో 90.

తక్కిన అన్ని రాష్ట్రాలలోకూడా ఇలాంటి విన్యాసాలు జరుగుతాయి.

ప్రతి "విన్యాసంలోను ఎన్. సి. సి కేడెట్లు సామూహికంగా ఎన్. సి. సి. ప్రతిజ్ఞను స్వీకరించి. జాతీయ పతాకావిష్కరణ సమయంలో సామూహికంగా జాతీయగీతాలాపనకూడా చేస్తారు.

అధిష్ఠాన వర్గంలో యు. పి. కాంగ్రెస్ ప్రత్యర్థివర్గం చర్చలు

న్యూఢిల్లీ ఆగస్టు 11 (పి.టి.ఐ)

యు. పి. మంత్రివర్గ విస్తరణాన్ని పరిష్కరించే నిమిత్తం నేడిక్కడ సమాలోచనలు కొనసాగినవి

ప్రత్యర్థి వర్గానికి చెందిన మంత్రులు శ్రీ యుతులు కమలాపతి త్రిపాఠీ చతుర్భుజ శర్మ నేడు లాల్ బహాదుర్ శాస్త్రి, శ్రీమతి ఇందిరా గాంధీలతో చర్చలు జరిపారు.

యు. పి. సి సి మాజీ అధ్యక్షుడు శ్రీ యం. పి. ఉపాధ్యాయకూడా శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రితో చర్చలు జరిపారు.

ఇక్కడనుండి నేడు లక్నోకు వెళ్ళేముందు ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్తా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పతో చర్చలు జరిపారు.

ఎ. ఐ. సి. సి సమావేశాల నిమిత్తం ఇక్కడికి వచ్చిన యు పి మంత్రులు నేటిరాత్రి లక్నోకుబయలుదేరివెళ్ళారు.

కోసీనది వరదల పిజ్యంభణ

చాల్వావద్ద అడ్డుకట్టల నిర్మాణం

పాట్నా, ఆగస్టు 11 (పి.టి.ఐ.)

కోసీనది వరదలు చాల్వావద్ద కట్టలను చాలవరకు కోసివేయడంతో మైలు పొడవున అడ్డుకట్టల నిర్మాణం నేడు ప్రారంభించారు.

బీహార్ ఇరిగేషన్ మంత్రి శ్రీ దిప్ నారాయణ్‌సింగ్ చాల్వా మండి నేడిక్కడికి తిరిగివచ్చి పైవిషయాన్ని ప్రకటించారు. 1000 మంది కార్మికులు కట్టల నిర్మాణంలో పాల్గొంటున్నారనీ, రేపు ఈ సంఖ్యను రెట్టింపు చేస్తారనీ ఆయన వివరించారు.

అడ్డుకట్టల నిర్మాణం ఒకవైపు కొనసాగుతుండగా ప్రవాహం మరోవైపున కట్టలను కోసివేస్తూనే ఉన్నది. అహోరాత్రాలు, నిర్విరామంగా నిర్మాణం జరుగుతున్నది.

నిర్మాణంలో పాల్గొంటున్న కార్మికులకు సదుపాయాల విషయమై ఇరిగేషన్ మంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చలు జరిపారు.

సంపూర్ణ సహకారం

ఆఫ్రికా విదేశాంగ మంత్రుల సమావేశ నిర్ణయం

సింహళంలో తమిళభాషా ప్రజల ఆందోళన

కొలంబో ఆగస్టు 11 పి.టి.ఐ

ఈ సంవత్సరం అక్టోబరు ఒకటోవ తేదీవరకు సింహళంలోని తమిళభాష మాట్లాడే ప్రజలు తమ వ్యాయనమ్మతమైన కోర్కెలను సింహళప్రభుత్వంఅంగీకరించివిచక్షణతావిచారానికి స్వస్తిచెప్పినట్లయితే శాసనోల్లంఘనోద్యమం ప్రారంభించగలమని ప్రకటించారు.

జాఫ్నాలో రెండు రోజులపాటు జరిగిన ఫెడరల్ పార్టి కేంద్ర కార్యవర్గం ఈ నిర్ణయం గైకొన్నది.

శాసనోల్లంఘనోద్యమానికి తొలి చర్యగా 1963 అక్టోబరు ఒకటో తేదీ నుండి ప్రభుత్వోద్యోగులందరికి వ్యతిరేకంగా అహింసకరణోద్యమం ప్రారంభించబడగలదని, సింహళ భాష మాత్రమే" ఉండాలి అన్న ఉద్యమాన్ని సమర్థించే వారందరి వ్యతిరేకంగా ఈ అహింసకరణోద్యమం సాగగలదని ఫెడరల్ పార్టి కార్యవర్గం ప్రకటించింది

వచ్చే సంవత్సరారంభం నుండి సింహళ భాషను అధికార భాషగా చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 11

ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశాలు ఇక్కడ ఈనెల 10,11 తేదీలలో శ్రీ డి. కృష్ణమూర్తి ((శాకుళం) అధ్యక్షతన జరిగాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 16 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు. గత సమావేశంలో తీసుకొన్న నిర్ణయానుసారంగా నగర విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ రవికుమార్ నుశ్రీరామ మోహన్ రావుఖమ్మం శ్రీ మనోహన్ రెడ్డి(హైదరాబాదు)లను కోఆప్ సభ్యులుగా చేర్చుకొనుటకు సమావేశంలో కార్యవర్గం నిర్ణయించింది. గత కొలదిమాసాలలో జరిగిన కృషిని పేర్కొంటూ సమాఖ్య కార్యదర్శి శ్రీ కె నాగేశ్వరరావు నివేదికను సమావేశానికి సమర్పించారు. తర్వాత ఆయా అంశాలపై సమావేశ సభ్యులు తీర్మానాలు చేసారు.

'అభివృద్ధి నిరోధక విధానాలను ప్రతిఘటించాలి'

ఢిల్లీ కార్మికుల సభలో శ్రీ డాంగే విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పి. టి. ఐ.)

ఆర్థిక ఆహార సమస్యలపై ప్రభుత్వం అనుసరిస్తున్న "అభివృద్ధి నిరోధక"విధానాల మార్చుకోవాలని, కేంద్ర మంత్రివర్గంలోని ప్రస్తుత ఆర్థిక ఆహార శాఖల మంత్రుల తొలగింపుకోసం ఆందోళన జరపవలసిందిగా ఢిల్లీ, కార్మికులకు శ్రీ యస్. ఏ. డాంగే నేడు విజ్ఞప్తి చేసారు.

మొత్తం 80 వేల సభ్యత్వంకల 100 ఢిల్లీ ట్రేడ్ యూనియన్లకు చెందిన 100 మంది ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ డాంగే పై విధంగా విజ్ఞప్తి చేసారు.

ధరలు, పన్నులు పెరుగుదలనిర్బంధపొదుపు పథకానికి వ్యతిరేకంగాను, బ్యాంకులు విదేశ వాణిజ్య సంస్థల జాతీయకరణచేయలేనిత్యంతోనూ విస్తృతప్రజా ఉద్యమాన్ని ప్రారంభించాలని ఈ సమావేశం పక్రగ్రీవంగా తీర్మానించింది.

చైనీస్ యుద్ధోన్మాదధోరణులను నిశితంగా విమర్శిస్తూ, మన దేశంలో అభివృద్ధి నిరోధకులు అమెరికన్ సామ్రాజ్యవాదులతో లాలూచీపడి ప్రస్తుత క్లిష్ట పరిస్థితిని స్వప్రయోజనాలకు వినియోగించుకోవాలని యత్నిస్తున్నారని శ్రీ డాంగే అన్నారు

ఈ అభివృద్ధి నిరోధకులు ప్రభుత్వంలో అత్యున్నత స్థాయిలో బలపడుతున్నారనీ తమ అధికార స్థానాలను తమ విధానాలను తారుమారు చేయడానికి వినియోగిస్తున్నారనీ. ప్రభుత్వం క్రమంగా అంతిదులకు తలఒగ్గుతున్నదని ఆయన అన్నారు

ఈ అభివృద్ధి నిరోధకులు, వారి సామ్రాజ్యవాద మిత్రుల యత్నాలను వమ్ముచేయడం కార్మికవర్గ కర్తవ్యమని శ్రీ డాంగే ఉద్బోధించారు.

ఖుట్టో ప్రకటన

(1వ పేజీ తరువాయి)

న్నదని ఖుట్టో ఆరోపించారు భారత ప్రభుత్వ ఆరోపణలు పూర్తిగా అసత్యమని ప్రకటిస్తూ, ఇండియాయే పాక్ సరిహద్దులలో సేనలను కేంద్రీకరించిందనీ ఖుట్టో ప్రత్యారోపణ చేసారు

ఈలాంటి చర్యలు శాంతికి దోహదకారులు కావని ఉభయ దేశాలమధ్య స్నేహ సంబంధాలు పెంపొందే అవకాశం కల్పించ జాలవని ఇండియాకు హెచ్చరిక చేయాలని పాకిస్తాన్ కాంక్షిస్తున్నట్టు ఆయన వివరించారు.

సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగడం రాష్ట్రానికి అన్నివిధాలా శ్రేయస్కరం

ఎ. ఐ. సి. సి. తీర్మానంపట్ల హర్షాన్ని ప్రకటిస్తూ (శ్రీ) చెన్నారెడ్డి సూచన

హైదరాబాదు, ఆగస్టు 11 (ఎ ఎన్ ఎస్.)

సీనియర్ కాంగ్రెస్ మంత్రులు అందరూ రాష్ట్రాల ముఖ్య మంత్రులు కేంద్ర మంత్రులతో సహా పదవులకు రాజీనామా ఇవ్వాలని ఎ.ఐ.సి.సి. చేసిన తీర్మానంపట్ల రాష్ట్ర ప్రణాళికలు, పంచాయతీరాజ్ శాఖల మంత్రి డాక్టర్. యం. చెన్నారెడ్డి హర్షాన్ని వెల్లడించారు పరిపాలనా వ్యవహారాలు సాఫీగా సాగడానికి కార్యదక్షులుగా పేరు పొందిన వారి విషయంలో కొన్ని మినహాయింపులు ఉండాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేరాయన రాష్ట్ర మంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి నేడుఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎ ఐ సి సి తీసుకొన్న సాహసోపేతమైన ఈ చర్యను తాము హర్షిస్తున్నామన్నారు

ఈ తీర్మానం ప్రముఖ నాయకులు ప్రజా విశ్వాసము పొందడానికి తమ పదవులకు రాజీనామా చేయడానికి పునరంకితం చేయడానికి దోహదం చెస్తున్నదన్నారు ప్రజలను సంఘటితం చేయడానికి తొడ్పడగలదన్నారు ముఖ్య నాయకులలో కొందరు తమ అధికార పదవులను వదలి సంస్థకు సేవ చేయడానికి తమ సంసిద్ధతను తెలియ జేసారు.

కేంద్ర రాష్ట్ర పరిపాలనా వ్యవహారాలు కుంటుపడకుండా పాలనా సామర్థ్యం తంగా సాగడానికిదోహదం చేయటలో కార్యదక్షుల విషయంలో కొన్ని మినహాయింపులు ఉండాలన్నారాయన.

మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి ఆంధ్రప్రదేశ్ గురించి ప్రస్తావించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికూడ తమ పదవికి రాజీనామాయిచ్చి సంస్థకు సేవచేయడానికై తమ సంసిద్ధతను తెలియచేసారన్నారు, అయితే ఆయన గతంలో రెండు పర్యాయములు సంస్థ కొరకు అధికార పదవులకు రాజీనామా యిచ్చి వరుసగా ఎ. పి. సి సి ఎ ఐ సి. సి. అధ్యక్ష పదవులను స్వీకరించారని డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు

ఆంధ్రప్రదేశ్ శ్రేయస్సుదృష్ట్యా శ్రీ నీలం సంజీవ రెడ్డి అధికార పదవిలో వుంటూ రాష్ట్రప్రభుత్వ వ్యవహారాల నిర్వహణలో సారథ్యం వహించవలసిన అవసరమెంతైనా వున్నదన్నారాయన.

కామన్వెల్త్ సర్వే ఉద్యోగుల సమావేశం

లండన్, ఆగస్టు 11

ఇతర దేశాలలోని సమకాలీనులు పరిచే కొత్త పద్ధతులను అనుసరించుతున్నారో చూచి, తన కృషి మంచి చెడుల విగ్గుతెల్పుకొనడానికి కామన్ వెల్త్ సర్వే ఉద్యోగుల సమావేశంవంటి సమావేశాలు పనికి వస్తవని ఇండియా సర్వే (సెయింటింగ్ డైరెక్టరేట్ డైరెక్టరు కర్నల్ జె ఎఫ్. దలాల్ అన్నారు. జూలై 22 నుంచి 31 వరకు జరిగిన కామన్ వెల్త్ సర్వే ఉద్యోగుల సమావేశానికి కామన్ వెల్త్‌లోని వివిధ దేశాల నుంచి 150 మంది ఉద్యోగులు వచ్చారు.

ఆధునిక సర్వే పద్ధతులను గురించి నిపుణులు ప్రత్యేక వ్యాసాలు చదివినారు. అమెరికా నుంచి, ఐరోపా రాజ్యాల నుంచి పరిశీలకులుగా వచ్చిన సర్వే నిపుణులను కలుసుకునే అవకాశం కామన్ వెల్త్ దేశాల ప్రతినిధులకు లభించినది.

భారతదేశ ప్రతినిధులుగా కర్నల్ లాల్, కర్నల్ ఆనంద్ సమావేశంలో పాల్గొన్నారు. కర్నల్ దలాల్ ఇట్లా చెప్పారు. "శిక్షణా సంస్థ డైరెక్టరుగా భారతదేశ లో సర్వే పరులకు సుశిక్షితులైన సర్వే ఉద్యోగులను తయారు చేయడము నా కార్యత కనుక బర్క్‌పూర్‌లోని నూబరీ మిలిటరీ సర్వే స్కూలికు వెళ్ళి అక్కడి శిక్షణ పద్ధతులను చూచి వచ్చాను.

కమ్యూనిస్టుల అవిశ్వాసతీర్మానం ఉద్దేశం నెహ్రూ రాజీనామాను కోరడం కాదట

పాటిల్, మొరార్జీలు ప్రభుత్వం నుండి వైదొలగాలని శ్రీ డాంగే అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (యు ఎన్ ఐ)

నెహ్రూ ప్రభుత్వంపైన భారత కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటులో ప్రవేపాదించదలచిన అవిశ్వాసతీర్మానం ఉద్దేశం ప్రధాని నెహ్రూ రాజీనామా చేయమని కాదని కాబట్టి తమఅవిశ్వాస తీర్మానం ఇతర అవిశ్వాస తీర్మానాల కంటె భిన్నమైనదని కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. ఏ డాంగే అన్నారు.

ప్రజా వ్యతిరేక పన్నుల విధానానికి విభలమై పోయిన ఆహార విధానానికి బాధ్యులైన శ్రీ మొరార్జీ, శ్రీపాటిల్ ప్రభుత్వంనుండి రాజీనామా చేయాలని తాము కోరుతున్నామని ఆయన అన్నారు.

అభివృద్ధి నిరోధకులు ప్రభుత్వ మూల విధానాల దెబ్బతీయడానికి అవకాశలేని విధంగా ప్రధాని ప్రభుత్వాన్ని పునర్వ్యవస్థీకరించాలని శ్రీ డాంగే కోరారు

"ఫాసిస్టు శక్తులున్నది కాంగ్రెసులోనే"

దేశంలో ఫాసిస్టు ధోరణులను ప్రబలింపచేయజూస్తున్న శక్తులు మరెక్కడో కాదు. కాంగ్రెసులోనే ఉన్నాయని ప్రధాని గుర్తించాలని కూడా శ్రీ డాంగే అన్నారు.

ప్రభుత్వాన్ని, దేశాన్ని మితవాద వర్గాలు ఆంగ్లో-అమెరికన్ కూటంలోనికి జారుకుపోతున్న ప్రమాదం వైపు దృష్టి సారించడానికి తమ పార్టీ నెహ్రూ ప్రభుత్వం పైన అవిశ్వాసం తీర్మాన ప్రతిపాదిస్తున్నదని శ్రీ డాంగే వివరించారు. మితవాద వర్గంవారు పైశాచికత్వాన్ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వరంగాన్ని బలహీన పరస్తూ దేశంలో విదేశ పెట్టుబడులను ప్రోత్సహిస్తూ జాతిని ద్రోహానికి పాల్పడుతున్నారని శ్రీ డాంగే అన్నారు.

ఇటీవల బాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని ఉదహరిస్తూ మితవాద వర్గం ప్రభుత్వంలో ఏవిధంగా వ్యవహరిస్తున్నదీ ఆయన మాట్లాడారు. ఈ ఒప్పందాన్ని పూర్తిగా రద్దుచేయాలని తమ పార్టీ కోరుతున్నదని ఆయన అన్నారు.

అమెరికా, బ్రిటన్ల సైనిక అధికారులతో భారత సైనిక దళాల మధ్య సంయుక్త విన్యాసాలు జరపడాన్నికూడా ఆయన విమర్శించారు. ఆ దేశాల సైనికాధికారులు వస్తున్నారు, పోతున్నారు. అనిమాత్రం చెబుతున్నారు కాని, కొంత కాలానికి రావడమే తప్ప పోవడమంటూ ఉండదేమోనని మాతృభయం అన్నారు శ్రీ డాంగే.

సంయుక్త సైనికానికి విన్యాసాలకోసం కుదిరిన ఒప్పందానికి శ్రీ నెహ్రూ యే బాధ్యుడని తెలిస్తే నెహ్రూ రాజీనామా చేయాలని కమ్యూనిస్టు పార్టీ కోరగలదా అని ప్రశ్నించగా ప్రభుత్వ మూలవిధానాలను ప్రధాని ఉల్లంఘిస్తున్నట్టు తమపార్టీ అభిప్రాయపడినట్లయితే తప్పకుండా అంతపని చెయ్యగలం అని శ్రీ డాంగే అన్నారు.

సంయుక్త విన్యాసాలు జరగనట్లయితే భారత సైనికులకు రాడార్ గురించి తెలిసేదెట్లా అని ప్రశ్నించగా కొందరిని విదేశాలకు పంపవచ్చు కాని విదేశస్థులైన నిపుణులను మన దేశంలోనికి రప్పించి ఉమ్మడి విన్యాసాలు జరపరాదని ఆయన అన్నారు.

ఆంగ్లో-అమెరికన్ దేశాలు సహాయం చేస్తున్నందుకు ఎన్నో షరతులు విధిస్తున్నారు. సోవియట్ యూనియన్ రక్షణ కోసం చేస్తున్నంత సహాయం ప్రపంచంలోని మరేదేశము చేయడం లేదని, షరతులుకూడా విధించడం లేదని కేవలం ఇండియా రక్షణ పాటవాన్ని పెంచడానికి మాత్రమే రష్యా సహాయం చేస్తున్నదని ఆయన అన్నారు.

సిక్కింలో ప్రవేశించిన టిబెటన్ల అరెస్టు

గాంగ్‌టక్, ఆగస్టు 10 (పి.టి.ఐ)

టిబెట్ వైపునుండి ఇటీవల సిక్కింలో ప్రవేశించిన పన్నెండు మందిపై గాటిబెటన్లను సైనికులు అరెస్టుచేసి సిక్కిం పోలీసులకు అప్పగించారని నిన్న తెలియవచ్చింది.

శరణార్థులమని చెప్పుకొంటున్న ఈ టిబెట్లను మూడు జట్లుగా సిక్కింలో ప్రవేశించారు. టిబెట్ లో జీవన పరిస్థితులు దుర్భరమైనందున, సిక్కింలో తలదాచుకొనే ఉద్దేశంతో తాము వచ్చినట్టు వారు అధికారులతో చెప్పారని తెలుస్తున్నది.

సిక్కింలో కొత్తగా ప్రవేశించిన ఈ టిబెటన్ల విషయంలో సిక్కిం అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.

శ్రీనగర్‌లో జనరల్ చౌధురి

శ్రీనగర్, ఆగస్టు 11

సాయుధ దళాల ప్రధానాధికారి జనరల్ జె. యన్. చౌధురి నిన్న ఇక్కడికి వచ్చారు. లెఫ్టినెంట్ జనరల్ విక్రమసింగ్ తదితర ఉన్నత సైనికాధికారులు ఆయనకు శ్రీనగర్ విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

ఇండియా, ట్యునీషియా వాణిజ్య చర్చలు

ట్యూనిస్, ఆగస్టు 10 (ఎ ఎఫ్ పి)

ఇండియా, ట్యునీషియా దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాన్ని రూపొందించడంకోసం నిన్న ఇండియా, ట్యునీషియా అధికారులు రెండవసారి చర్చలు జరిపారు.

గురువారంనాడు ప్రారంభమయిన ఈచర్చలు ట్యునీషియా ప్రణాళిక, ఆర్థిక శాఖ కార్యాలయంలో జరుగుతున్నాయి.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ పాక్షిక ఒప్పందంపై జపాను సంతకం

వాషింగ్టన్, ఆగస్టు 10 (ఎ పి)

వర్షేబుధవారంనాడు అణ్వస్త్ర పరీక్షలనిషేధ పాక్షిక ఒప్పందంపై జపాను రాయబారి శ్రీ ర్యూజి కాకూచిలాంఛన పూర్వకంగా సంతకాలు చేస్తారని అమెరికా విదేశాంగశాఖ నిన్న ఇక్కడ ప్రకటించింది.

అటుబాంబు హోరాలకు గురిఅయిన జపాను ఈ నిర్ణయాన్ని చేయడం అమెరికన్ వర్గాలు హర్షించాయి భూగర్భంలో జరిగే అణ్వస్త్ర పరీక్షలు మినహా తక్కిన అన్ని విధములైన పరీక్షలను నిషేధించే ఈ ఒప్పందంపై ఇంతవరకూ 40 దేశాలు సంతకాలు చేశాయి.

బొంబాయిలో భవనం కూలి 8మంది మృతి: 13మందికిగాయాలు

బొంబాయి, ఆగస్టు 11 (పి.టి.ఐ)

బొంబాయి నగరం బైకుల్లా ప్రాంతంలో నేటి ఉదయం హోరుమని వర్షం కురుస్తున్న సమయంలో నాలుగంతస్తుల పురాతన భవనంలో కొంతభాగం కూలిపోగా ఎనమండుగురు చనిపోయారు. 18 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ ప్రమాదం ఫలితంగా సుమారు వందమంది నిరాశ్రయులైనారు ఈ భవనంలో నివసిస్తున్నవారు నిద్రమంచాలమీదనుండి లేవకమునుపే, ఈ ఘోర ప్రమాదం సంభవించింది.

ప్రమాదస్థితికి సమీపంలో నివసిస్తున్న మరోవ్యక్తి సమాచారం అందజేయగా పోలీసులు అగ్నిమాపక దళంవారు, హోంగార్డులు హుటాహుటిని వచ్చి శిధిలాలలో చిక్కుబడిన 14 మందిని బయటకు తీసారు వారిని ఆస్పత్రికి తీసుకు వెడుతుండగా, దారిలో ఏడుగురు మరణించారు తక్కిన ఏడుగురిని ఆస్పత్రిలో చేర్చడం జరిగింది మరణించిన వారిలో ఒక స్త్రీ, ముగురు పిల్లలు ఉన్నారు.

అయిదు గంటలపాటు వెతికిచూడగా, శిధిలాలలో ఒక బాలునిశవం దొరికింది

ప్రమాదస్థితికి అధికారుల రాక

నిద్రమంచం మీదనుండి హుటాహుటిన వచ్చిన మహారాష్ట్ర హోంమంత్రి శ్రీ పి కె సావంత్, పౌరరక్షణ శాఖ డైరెక్టర్ శ్రీ యం. కె. బి. మనిక్ జీ, మునిసిపల్ కమిషనర్ శ్రీ యస్. ఇ ముక్తాంకర్, అగ్నిమాపక దళం ప్రధానాధికారి శ్రీ బి యల్. జి. వెంగ్ సర్కార్ సహాయక చర్యలను పర్యవేక్షించారు.

కుంభవృష్టివల్ల నౌకలు, విమానాల, రాకపోకలకు అంతరాయం

బొంబాయి, ఆగస్టు 11

నిన్నటినుండి బొంబాయిలో సంతతధారాపాతంగా కురుస్తున్న కుంభ వర్షాల కారణంగా నేటి ఉదయం, విమానాలు నౌకలు, బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది కాంతాక్రజ్‌లో విమానాశ్రయం దట్టంగా మేఘాలు కమ్ముకున్నందువల్ల విమానాలకు మార్గం కనుపించలేదు.

ప్రధాని నెహ్రూ పకటన

(1వ పేజీ తరువాయి)

వ్నారు.

దురాక్రమణ ప్రతిఘటనకు సర్వసన్నద్ధత

మన రక్షణ సన్నాహాలను గురించి కొందరు సభ్యులు ప్రశ్నించగా చైనీస్ దురాక్రమణ దారులు భారత భూభాగంలో అడుగుపెడితే తిప్పికొట్టడానికి అవసరమైన ఏర్పాట్లన్నీ జరిగినట్టు ప్రధాని వివరించారని తెలుస్తున్నది.

ప్రధాన నగరాలలో రేడార్ పరికరాల ఏర్పాటు

చైనా విమానదాడులను జరిపే పక్షంలో ఎదుర్కొనేందుకై ప్రధానమైన నగరాలు, పారిశ్రామిక కేంద్రాల సమీపంలో రేడార్ పరికరాలను నెలకొల్పడం జరుగుతుందని ప్రధాని వివరించినట్టు తెలుస్తున్నది.

భూతలింగం బృందం చర్చలు సంతృప్తికరం

రష్యా ప్రభుత్వంతో చర్చలకై వెళ్ళిన భూతలింగం బృందం సంప్రదింపులు సంతృప్తికరంగా జరిగాయనీ తగినంత పెద్ద పరిమితిలో సోవియట్ సహాయం అభించగలదని ఆశిస్తున్నాననీ ప్రధాని వివరించారు.

సూపర్ సానిక్ విమానాల సరఫరాకు అమెరికా, బ్రిటన్ల విముఖత

అమెరికా, బ్రిటన్ సూపర్ సానిక్ విమానాలను ఇండియాకు అభివృద్ధిచేయడానికి విముఖంగా ఉన్నందున ఆ ప్రస్తావనే లేదని ప్రధాని అన్నారు.

ట్రాన్స్‌మిటర్ ఒప్పందంపై వివరణ

కలకత్తాలో శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్ నెలకొల్పేనిమిత్తం అమెరికాతో కుదుర్చుకొన్నఒప్పందాన్ని, దానిపై నెలకొనబడిన పరిస్థితిని ప్రధాని వివరించారు.

ఈ విషయమై కొన్ని నెలలుగా సంప్రదింపులు జరుగుతున్నాయనీ, అయితే ఒప్పందం ముసాయిదా సంతకాలకు పూర్వం మంత్రివర్గ పరిశీలనలోకి రాలేదనీ, ఇది పెద్ద పొరపాటే అనీ ప్రధాని వివరించారు.

ఈ ఒప్పందంలో కొన్ని మార్పులను సూచించామనీ, సమాధానం కోసం ఎదురు చూస్తున్నామనీ ప్రధాని పేర్కొన్నారు.

అస్సామ్, త్రిపురలలోకి పాకిస్థానీల అక్రమ ప్రవేశం

అస్సామ్, త్రిపుర, బెంగాల్ ప్రాంతాలలోకి పాకిస్థానీల అక్రమ ప్రవేశం గురించి కొందరు సభ్యులు ప్రస్తావించారు అక్రమవలసలనునిరోధించే నిమిత్తం పెక్కుచోట్ల తనిఖీ కేంద్రాలను నెలకొల్పడం జరిగినదని ప్రధాని వివరించారు.

రక్షణ సామగ్రుల ఉత్పత్తి కార్యక్రమాన్ని శ్రీ వై. బి. చవాన్ వివరించారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఉపనాయకుడు శ్రీ దాన్పు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రఘువాహ్ సింగ్ ప్రతిపక్షాల నాయకులైన శ్రీయుతులు ఎ. కె. గోపాలన్, హీరేన్ బరూవా ఆర్. యస్. యాదవ్ ఎ బి వాజపాయ్ యస్. ఎ రంగా, మసాని మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీమతి రేణు చక్రవర్తి వేరే సమావేశంలో పాల్గొన్నారు

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 16 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.

ముఖ్యమంత్రి సమక్షాన ఈనెల 14న ఎన్.సి.సి.ల ప్రమాణ స్వీకారం

హైదరాబాదు, ఆగస్టు 10 (ఎ ఎన్.ఎస్.)

ఈనెల 14న తేదీన ఉదయం 9 గంటలకు సికింద్రాబాదు పెరేడుమైదానంలో ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నంజీవరెడ్డి సమక్షాన ఎన్. సి. సి బాలబాలికలు ప్రమాణ స్వీకారం చేస్తారు.

జంటనగరాలలోని కాలేజిల పాఠశాలలకు సంబంధించిన ఎన్. సి సి కాడెట్ల పెరేడును పరిశీలించి గౌరవ వందనంస్వీకరిస్తారు.ఎన్.సి సి డైరెక్టరు ఎయిర్ కమొడోర్ సత్యనారాయణ ఈ పెరేడును జయప్రదం చేయడానికి కావలసిన సన్నాహాలు భారీ ఎత్తున చేస్తున్నారు.

మెదక్ జిల్లా ఎ.ఆర్.ఓల జాబితా

డి ఆర్.ఓ శ్రీ సూర్యనారాయణ జోషి ప్రకటన

హైదరాబాద్ ఆగస్టు11 ఎ ఎన్. ఎస్.

మెదక్ జిల్లా కాంగ్రెస్ ఎన్నికలో ద్యోగి శ్రీ సూర్యనారాయణజోషి ఈ క్రింది వారిని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించారు.

శ్రీ యుతులు శ్రీ ఎస్ వెంకట్రావు (సంగారెడ్డి పేట), శ్రీ కె. పి శుభప్రతిపాద్ (దొమ్మాట), శ్రీ గోపాలరాములు (గజ్వేల్) శ్రీ నర్సయ్య(రామన్నపేట) శ్రీమారెడ్డి (మెదక్) బి మధుసూదన్ రావు(నర్సాపూర్) రామిరెడ్డి (జోగిపేట) విష్ణువర్ధనరెడ్డి (నంగారెడ్డి) మీర్ ఇబ్రహీం అలీఖాన్ (శంకర్ పల్లి) పి. నరసింహారెడ్డి(జహీరాబాదు) శ్రీనివాస్ బంజ్ (నారాయణ్ ఖేడ్)

తుపానుఫలితంగాజపాన్ సముద్రంలో 19 నౌకల మునక:ఆరుగురి మరణం

టోక్యో, ఆగస్టు 10 (రాయిటర్)

జపాన్‌లో నేటి ఉదయం తుపాను వీచిన ఫలితంగా సముద్రంలో 19 నౌకలు మునిగిపోయినట్టు, ఆరుగురు మరణించినట్టు పోలీసులు తెలిపారు. మరి 39 మంది గాయపడ్డారనీ 8 మంది జాడ తెలియడం లేదని, కూడా వారు తెలిపారు,

మలేసియా స్థాపనకు రెండువారాలపాటు వాయిదాపడే సూచన

కౌలాలంపూర్, ఆగస్టు 11 (ఎ పి)

ఉత్తర బోర్నియోలో ప్రజాభిప్రాయాన్ని ఐక్యరాజ్య సమితి అధికారుల బృందాలు సేకరించడానికి వ్యవధి కల్పించే నిమిత్తం మలేసియా సమాఖ్య స్థాపన రెండువారాల పాటు వాయిదా పడడం సంభవమని దౌత్యవర్గాల వారు తెలుపుతున్నారు.

ఉత్తరబోర్నియో, సారవాక్ ప్రాంతాలలోను మలేసియా సమాఖ్యపై జనవాక్య సేకరణ ఎంత త్వరగా పూర్తి చేయలన్నా సెప్టెంబర్ 14 తేదీలోగా తొలగించడం అసాధ్యమని సమితి ప్రధాన కార్యదర్శి కార్యాలయం మలయా ప్రభుత్వానికి తెలియజేసినట్టు ఈ వర్గాల వారు పేర్కొంటున్నారు.

మలయా సింగపూర్, బ్రిటిష్ బోర్నియోలతో కలసి మలేసియా సమాఖ్యను ఈ నెల 31వ తేదీ నాడు నెలకొల్పాలని లోగడ నిర్ణయం జరిగింది. మలేసియా సమాఖ్య స్థాపన రెండు వారాలపాటు వాయిదా పడటమంటే మలయా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్‌కు రాజకీయ ఓటమి అని చెప్పవలసి ఉంటుంది.

ఇటీవల మనిలా శిఖరాగ్ర సమావేశంలో ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నోతో ఫిలిప్పైన్సు అధ్యక్షుడు మకటగాల్ జరిపిన చర్చలలో తుంకు పై విధంగా రాజీపడవలసి వచ్చింది.

ఇండోనీషియా, ఫిలిప్పైన్స్ ఒత్తిడిని పురస్కరించుకొని మలేసియా స్థాపన వాయిదా వేయబోనని మనిలా సభకు వెళ్ళకపూర్వం పెక్కుసార్లు తుంకు ప్రకటించారు.

సింగపూర్, బోర్నియోలపై తమ వలస ఆధిపత్యాన్ని విడనాడనున్న బ్రిటన్ జనవాక్య సేకరణకు త్వరలో అంగీకరించ వలసి ఉన్నది.

సమితి బృందాలు జనవాక్య సేకరణ నిర్వహించడానికి అనుమతించవలసిందిగా బ్రిటన్‌ను గడ్డగురువారం కోరినది. బ్రిటన్ తన అభిప్రాయాన్ని త్వరలో తెలుపడం సంభవమని దౌత్యవర్గాల వారు పేర్కొంటున్నారు.

మాస్కో ఒడంబడికపై పెకింగ్ పత్రిక విమర్శ

పెకింగ్, ఆగస్టు 11

కమ్యూనిస్ట్ చైనా నిన్న తిరిగి మాస్కో ఒడంబడికను తీవ్రంగా విమర్శించింది. ఇతర సోషలిస్టు రాజ్యాలకు అణ్వాయుధాలు దక్కకుండా చేయడానికి యత్నిస్తున్నదని పెకింగ్ పత్రిక "పీపుల్స్ డెయిలీ" ఒక వ్యాసంలో పేర్కొన్నది.

నగరంలో నేడు

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో సాయంత్రం 6-30లకు శ్రీ చిదురు వెంకట శేషయ్యగారి మృతికి సంతాప సభ జరుగుతుంది. రాష్ట్రీయోత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు సభకు అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి ఎల్లా ప్రగడ శీలా కుమారి, శ్రీ ఆదిరాజు వీరభద్రరావు సభలో ప్రసంగిస్తారు. రాష్ట్ర ప్రణాళికలు, పంచాయతీరాజ్ శాఖల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి శ్రీ వెంకట శేషయ్యగారి చిత్ర పటాన్ని ఆవిష్కరిస్తారు.

* * *

సికిందరాబాద్ ఆకుల బజారులోని శ్రీ గోపాలకృష్ణ భజన మందిరంలో సాయంత్రం 7 గంటలకు శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవం జరుగుతుంది, ఈ నెల 18 తేదీనుండి వచ్చేనెల 1వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి 9-30ల మంది హరికథలు, సంగీత కచేరీలు నృత్య సాంస్కృతిక ప్రదర్శనాలు జరుగుతాయి వినాయక చవితి సందర్భంలో ఈ నెల 28తేదీ సాయంత్రం 7 గంటలకు విఘ్నేశ్వర పూజ జరుగుతుంది.

మాస్కో-ఒడంబడికపై పశ్చిమ జర్మనీ సంతకం చేసే అవకాశాలు

రస్క్-అడినోవర్ సమాలోచనల అనంతరం ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

బాన్, ఆగస్టు 11 (ఎ. పి)

తమప్రభుత్వం అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపై సంతకాలు చేయడానికి అవకాశ మేర్పడిందని పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ప్రతినిధి నిన్నఇక్కడ అన్నారు. పశ్చిమజర్మనీ వైదేశాంగ విభాగ ప్రధానాధికారి శ్రీ కార్ల్ గుంథర్ వాన్ హాస్ మాట్లాడుతూ ఈ విషయంపై చర్చించడానికి పశ్చిమజర్మనీ ఛాన్సలర్ అడినోవర్, అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ సమాలోచనలు జరిపారని తెలియజేశారు.

ఈ సోమవారం నాడు ఒప్పందాన్ని సెనేటు విదేశ సంబంధాల సంఘానికి తాము ఏ విధంగా ప్రవేశపెడుతున్నదీ రస్క్ అడినోవర్‌తో జరిపిన చర్చలలో తెలియజేశారు.

డీన్ రస్క్ ఛాన్సెలర్ అడినోవర్‌తోను, విదేశాంగమంత్రి హెర్హార్డ్ షూమాడర్‌తోను నిన్న సుమారు గంటన్నర సేపు సంభాషించారు, తరువాత ఈ చర్చలలో ప్రెసిడెంట్ కెన్నెడి నిరాయుధీకరణ నిపుణుడు, కెన్నెడి పోలియట్ వ్యవహారాల సలహాదారుడు తెలిపిన థాంప్సన్ కూడా ఈ సమాలోచనలకు హాజరైనారు.

పశ్చిమజర్మనీ ప్రభుత్వం ఒప్పందాన్ని ఆహ్వానిస్తుందని, అయితే పార్లమెంటులో మెజారిటీ సభ్యుల అంగీకారం అభించవలసి ఉంటుంది. కాబట్టి ఇప్పుడే ఒప్పందంపైన సంతకం చేయడం సాధ్యపడదని అడినోవర్ డీన్ రస్క్‌తో చెప్పినట్టు ఆ ప్రతినిధి తెలియజేశారు.

ఎట్టకేలకు ఒప్పందంపై సంతకం చేయడానికి ఒక మార్గం కనుగొనడం జరిగిందని ఆయన తెలిపారు.

కమ్యూనిస్టుల ఆధ్యక్షంలో ఏర్పడిన తూర్పు జర్మనీ ప్రభుత్వాన్ని అమెరికా ఎట్టి పరిస్థితులలోనూ గుర్తించబోదని అమెరికా ప్రకటిస్తే మన ప్రభుత్వం సంతృప్తి చెందగలదని పశ్చిమ జర్మనీ ప్రభుత్వాధికారులు చెప్పారు.

ఒప్పందంపైన ఎన్నడు సంతకం చేసేది పశ్చిమ జర్మనీ మంత్రివర్గం నిర్ణయిస్తుంది. పార్లమెంటు అంగీకారం తీసుకోవడం అవసరమనుకుంటే ఒప్పందంపైన సంతకం చేయడానికి కొంత కాలంవట్టవచ్చు. అక్టోబరు 9 నాడు పశ్చిమజర్మనీ పార్లమెంటు సమావేశం జరుగనున్నది.

తూర్పుజర్మనీ ప్రభుత్వానికి ఉపయోగపడగల ఒప్పందాలు సోవియట్ యూనియన్‌తో అధ్యక్షత భావిలో కుదిరే అవకాశాలు లేవని అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ అడినోవర్‌తో చర్చల సందర్భంలో స్పష్టీకరించారు.

లిస్బన్, ఆగస్టు 11

గతనెల 31 నుండి ఈనెల 7 వరకు పోర్చుగీస్ పాయుధ దళాలు అంగోలాలో తిరుగుబాటుదారులతో జరిపిన పోరాటం ఫలితంగా ఎనిమిదిమంది సైనికులు మరణించినట్టు లువాండానుండి వచ్చిన అధికార వార్తలనుబట్టి తెలుస్తున్నది.

సవరణ

రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ ప్రచురణ "ఆంధ్రప్రదేశ్" మాసపత్రిక 1963 ఆగస్టు సంచికలో ప్రచురితమైన ముఖ్య మంత్రి లేఖపూర్తి పాఠం ఈనెల ఎనిమిదవ తేదీ "ఆంధ్రభూమి"లో ముద్రితమైన సందర్భంలో కొన్ని అనువాద దోషాలు దొరలినందుకు చింతిస్తున్నాం.

ఈనెల ఎనిమిదవ తేదీనాటి ఆంధ్రభూమిలో ప్రకటితమైన ముఖ్యమంత్రి లేఖఅనువాదంలో దిగువ వాక్యం ఉంది:

"క్రిందటి నెలలో నేను కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టునకు వ్రాసిన లేఖ పరిశీలవార్హమైంది. మరియొక ప్రాజెక్టునకుకూడా అంతర్జాతీయ అభివృద్ధి ఎసోసియేషన్ సహాయం లభించినందుకు నేను హర్షిస్తున్నాను."

ఆంగ్లమూలానికి సరియైన అనువాదం ఈ దిగువ నిస్తున్నాం.

"ఈ వందరూపాయలలో గత లేఖలో నేను పేర్కొన్న కొత్తగూడెం థర్మల్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు, దానికి అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ ఇచ్చినసహాయాలమగుర్తించి మీరు జ్ఞప్తికి తెచ్చుకోవచ్చు. మరొక మన ప్రాజెక్టుకు ఇటువంటి సహాయం లభించిందని చెప్పడానికి నేను ఎంతో ఆనందిస్తున్నాను."

4వ దిగ్విజయ సంయుక్తవారం!

శ్రీ మహావిష్ణువు శ్రీ కృష్ణుడుగాను, శ్రీరాముడిగాను కనిపించే "విష్ణుమాయ" గాథను ఈ జన్మాష్టమి రోజున చూడండి....

దర్శకత్వం: నమ్మాళ్వార్ సంగీతం మల్లేశ్వరరావు

ప్యాలెస్ హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్ మార్కండేయ వరంగల్

రోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

ఆటల సమయాలలో అడ్వాన్సుబుకింగు లేదు.

-ధనలక్ష్మి పిక్చర్స్-

ఆకాశవాణి — మంగళవారం 13-8-1963

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-30 సుప్రభాత: కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లమున వార్తలు 6-45 భక్తిరంజని: (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 వస్తుశాంతం 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-30 మధుర సంగీత 7-45 రాగ మంజరి 8-00ఆంగ్లమున వార్తలు 8-15 విజయవాడవలె 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 వాద్య గోష్ఠి 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాదు బి వలె 2-10 ఉర్దూలో పాటలు 2-30 హైదరాబాదు బి వలె 2-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వికటనలు 6-50 పౌరాణిక వార్తలు 7-20 మగం సంగీత 8-30 నగరవాణి: సంగీత సాహిత్య సామరస్యం 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడ (శ్రోతలకు 7-30 హైదరాబాద్ బి వలె 7.45 రేడియో వార్తావాహిని 8-00 శ్రోతలు కోరిన పాటలు 8-30 ఎస్. ఎల్ ఎన్. శాస్త్రి వయోలిన్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 మువ్వల్లో పాట 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

39.42 మీ (7615 కిలోసై)

ఉ: 1-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి

42.01 మీ 7140 కిలోసై

మ: 11-40 హైదరాబాద్ ఎ వలె 12-10 ఎస్ ఎల్ ఎన్ శాస్త్రి వయోలిన్ 2-30 హైదరాబాద్ ఎ వలె 2-30 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సాహిత్య వందిని(విజయవాడనుండి రిలే) 7-45 హైదరాబాద్ ఎ వలె 9-25 విరామ సంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి :జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లమున వార్తలు 6-45 భక్తిరంజని: 6-55 మాతృముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 కటిరేవేమం 7-30 చతురంగం: కదంబ కార్యక్రమము 7-30ఆ దేశులాం అలీఖాన్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 దేశభక్తిగేయాలు 8-30 చదల సుబ్బయ్య; వయొలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్ర గానం 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-10 భారతదేశం — సైనిక భూతం 12-20 వాద్య సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమం(హైదరాబాదు నుండి రిలే) 1-30 వనితవాణి స్త్రీల కార్యక్రమము 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిందీలో వార్తలు 1-55 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

సా:6-00 స్థానిక ప్రకటనలు 6-05 పౌరాణిక వార్తలు 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-30 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్య నందిని సాహిత్య కార్యక్రమము 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే) 8-00 పాంచజన్య రూపకం 8-30 కల్పతరు శ్రోతలు కోరిన పాటలు 9-10 ఆంగ్లమున వార్తలు 9-30 అఖిల భారత సంగీత రూపక కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 10-30 ఆంగ్లమున వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి జనగణమన.

నేపాల్-టిబెట్ సరిహద్దులలో చైనీస్ సైనిక సన్నాహాలు

పిలిబీత్, ఆగస్టు 11

నేపాల్, టిబెట్ సరిహద్దులోని తజాంగోట్ వద్దచైనీస్ సైనిక సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నట్టు భోటియా వర్తకులు చెబుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

భోజ్ నాథ్ గోంపావద్ద చైనీయులు ఒక కొత్త సైనిక కేంద్రాన్ని నెలకొల్పినట్టు ఈ వర్తకులు చెబుతున్నారు.

'మనిలా శిఖరాగ్ర సభ నిర్ణయాలు లండన్ ఒప్పందానికి అడ్డురావు'

బ్రిటన్‌కు మలయా హామీ

లండన్, ఆగస్టు 11 (రాయిటర్)

మనిలా శిఖరాగ్ర సమావేశం నిర్ణయాలు గత మాసంలో లండన్‌లో సంతకాలు జరిగిన మలేసియా ఒప్పందంలో పేర్కొన్న రక్షణ ఏర్పాట్లకు ఏ విధంగా ప్రతిబంధకం కాజాలవని మలయా బ్రిటన్‌కు హామీ ఇచ్చినట్టు కామన్వెల్తు వ్యవహారాల కార్యాలయం నిన్న ప్రకటించింది.

బ్రిటిష్, మలేసియ